తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

ఎడిటర్: గడ్డం నాగరాజు గౌడ్

94949 23460

https://epaper.tharangalu.in

జాతీయ దిన పత్రిక

RNI. TELTEL / 2022 / 83463

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శుక్రవారం
31 జులై 2026
సంపుటి 03
సంచిక 291
పేజీలు 8
వెల రూ.5.00

Published From : Hyderabad,Circulated:Telangana,Andhrapradesh

Epaper: www.tharangalu.in.com




# తరంగాలు కథనంతో కదిలిన యంత్రాంగం



“కబ్జా కోరల్లో ఆకేరు వాగు” శీర్షికతో తరంగాలు జాతీయ దినపత్రికలో గురువారం ప్రచురితమైన ప్రత్యేక కథనానికి అధికార యంత్రాంగం స్పందించింది. ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని శ్రీ అరబిందో పాఠశాల ఆవరణలో చేపట్టిన నిర్మాణాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఇరిగేషన్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు అమర్‌నాథ్, శ్రీధర్, వర్ధన్నపేట రెవెన్యూ ఆర్‌ఐ భరత్ సంయుక్తంగా స్థలాన్ని పరిశీలించి ప్రాథమిక వివరాలు సేకరించారు. త్వరలో అధికారిక సర్వే నిర్వహించి ఆకేరు వాగు అసలు హద్దులను (బౌండరీ) ఖరారు చేస్తామని తెలిపారు.

సర్వే నివేదిక ఆధారంగా పూర్తి వివరాలను వెల్లడిస్తామని, ఒకవేళ వాగు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలో నిర్మాణాలు జరిగినట్లు నిర్ధారణ అయితే ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా సంబంధిత వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. ఈ పరిణామంతో ఆకేరు వాగు ఆక్రమణల వ్యవహారం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. సర్వే అనంతరం వెలువడనున్న నివేదికపై స్థానిక ప్రజలు, పర్యావరణ వేత్తలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

- ఆకేరు వాగు కబ్జాపై అధికారుల దర్యాప్తు
- శ్రీ అరబిందో పాఠశాల నిర్మాణాలపై ఇరిగేషన్--రెవెన్యూ సంయుక్త పరిశీలన
- త్వరలో అధికారిక సర్వేతో వాగు హద్దుల నిర్ధారణ
- బఫర్ జోన్‌లో నిర్మాణాలు తేలితే కఠిన చర్యలు తప్పవు
- ఇరిగేషన్ ఏఈఈ లు అమర్‌నాథ్, శ్రీధర్, రెవెన్యూ ఆర్ ఐ భరత్

వర్ధన్నపేట ప్రతినిధి , జూలై 30 (తరంగాలు):


తరంగాలు

## కబ్జా కోరల్లో ఆకేరు వాగు..!

- ఆకేరును మింగిన శ్రీ అరబిందో పాఠశాల యాజమాన్యం?
- ఎఫ్‌టీఎల్,బఫర్ జోన్‌లో నిర్మాణాలపై తీవ్ర ఆరోపణలు
- అధికారులు మౌనం ఆక్రమణదారులకు వరమా...?
- మున్సిపాలిటీ పట్టించుకోదు... నీటిపారుదల,రెవెన్యూ శాఖలు చోద్యం చూస్తున్నాయా?
- వాగు రక్షణకు ఏర్పాటు చేసిన నిబంధనలు గాలికి.?
- ఉన్నతాధికారులు స్పందించి ఆకేరు వాగు ఎఫ్టీఎల్, బఫర్ జోన్ సరిహద్దుల రీ సర్వే చేయాలి
- అక్రమ నిర్మాణాలపై విచారణ చేపటాలి

తీసుకోవాలని పట్టణ వాసుల డిమాండ్



తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
ఎడిటర్: గడ్డం నాగరాజు గౌడ్
94949 23460

https://epaper.tharangalu.in
జాతీయ దిన పత్రిక
RNI. TELTEL / 2022 / 83463
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శుక్రవారం
31 జూలై 2026
సంపుటి 03
సంచిక 291
పేజీలు 8
వెల రూ.5.00

Published From : Hyderabad,Circulated:Telangana,Andhrapradesh
Epaper: www.tharangalu.in.com

## వాయుగుండం ప్రభావంతో భారీ వర్షాలు

- అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు
- అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి




హైదరాబాద్,జూలై 30(తరంగాలు ప్రతినిధి) : వాయుగుండం ప్రభావం నేపథ్యంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో అధికారులు అప్రమ త్తంగా ఉండాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు. ఛత్తీస్‌గఢ్ మీదుగా పయనిస్తున్న తీవ్ర వాయుగుండం, చురుగ్గా ఉన్న నైరుతి రుతుపవనాల ప్రభావంతో తెలంగాణవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిక చేసింది. ఈ నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. జిల్లా స్థాయిలో రెవెన్యూ యంత్రాంగం అన్ని శాఖలతో సమన్వయం చేసుకొని నిరంతరం క్షేత్రస్థాయిలో అందుబాటులో

మిగతా 2వ పేజిలో..

## సోషల్ మీడియాలో ప్రధాని రాజీనామా లేఖ

- ఫేక్ లేఖగా గుర్తించిన కేంద్ర సంస్థ పిఐబి
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచన



న్యూఢిల్లీ,జూలై30(తరంగాలు ప్రతినిధి) ప్రధాని నరేంద్ర మోదీ రాజీనామా చేసినట్లు ఆయన సంతకంతో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న లేఖ పూర్తిగా ఫేక్ అని కేంద్ర ప్రభుత్వ ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో పీఐబీ ఫ్యాక్ట్ చెక్ విభాగం నిర్ధారించింది. ప్రధానమంత్రి కార్యాలయం నుంచి అలాంటి లేఖ ఏదీ విడుదల కాలేదని, మోదీ కూడా దానిపై సంతకం చేయలేదని స్పష్టం చేసింది. నెట్టింట చక్కర్లు కొడుతున్న ఈ ఫేక్ లెటర్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. అధికారిక వర్గాల నుంచి నిర్ధారణ చేసుకోకుండా ఇలాంటి సందేశాలను నమ్మకూడదని, ఫార్వర్డ్ చేయకూడదని 'ఎక్స్' వేదికగా పీఐబీ సూచించింది. 'ప్రధాని సంతకంతో ప్రచారంలో

మిగతా 2వ పేజిలో..



## వందేమాతరం గీతానికి పార్లమెంట్ ఆమోదం

**లోక్‌సభలో ఆమోదం పొందిన బిల్లు**

న్యూఢిల్లీ,జూలై30(తరంగాలు ప్రతినిధి :) వందేమాతరం గేయాన్ని అవమానించడం నేరంగా పరిగణించే బిల్లుకు పార్లమెంటు ఆమోదం లభించింది. రాజ్యసభలో ఆమోదం పొందిన బిల్లుకు లోక్‌సభ కూడా తాజాగా గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో త్వరలో ఇది చట్ట రూపం దాల్చనుంది. ప్రతిపక్షాల నిరసనల నడుమ లోక్‌సభ నేడు మూజువాణి ఓటుతో బిల్లుకు ఆమోదం తెలిపింది. జాతీయ గేయాన్ని

మిగతా 2వ పేజిలో..


## తెలంగాణ విద్యారంగం బలోపేతానికి కృషి

- కార్పోరేట్‌కు దీటుగా పాఠశాలల అభివృద్ధి
- పిల్లల భవిష్యత్ తీర్చి దిద్దేందుకే విద్యాశాఖ చూస్తున్నా
- పిల్లలను హాస్టళ్లలో వేయడంతో దెబ్బతింటున్న కుటుంబ బంధాలు
- మండలం క్లస్టర్‌గా విద్యా ప్రణాళిక రూపొందిస్తున్నాం
- ఉపాధ్యాయుల పదోన్నతలపై అనుమానాలు వద్దు
- 2034 వరకు నేనే ముఖ్యమంత్రిగా ఉంటా
- సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి




హైదరాబాద్,జూలై30 (తరంగాలు ప్రతినిధి) తెలంగాణను విద్యాపరంగా అగ్రగామిగా నిలబెట్టేం దుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. స్కూళ్లను ప్రైవేటుకు దీటుగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యారంగాన్ని పూర్తిస్థాయిలో బలోపేతం చేసేందుకే రాష్ట్ర బడ్జెట్‌లో ఏకంగా 9 శాతం నిధులను ఖర్చు చేస్తున్నామని వెల్లడించారు. ఓట్ల రాజకీయం కోసం కాకుండా, పిల్లల బంగారు భవిష్యత్తును దిద్ది తీర్చాలనే ఏకైక లక్ష్యంతోనే విద్యాశాఖ బాధ్యతలను తాను స్వయంగా పర్యవేక్షిస్తున్నానని తెలిపారు. గతంలో ఉన్నవారు ఇరిగేషన్ శాఖను ఎంచుకుంటే, నేను విద్యాశాఖ బాధ్యతను నా వద్దే ఉంచుకున్నా. 80 వేల పుస్తకాలు చదివానన్న నాయకుడి కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయింది. కానీ నా ప్రాధాన్యత ప్రాజెక్టులు కావు, పిల్లల చదువులే అని సీఎం అన్నారు. లక్షల మంది ఇంజనీరింగ్ పట్టాలు పొందుతున్నా, ఉద్యోగానికి దరఖాస్తు రాసుకోలేని పరిస్థితి రాకూడదని, విద్యా ప్రమాణాలను పెంచడమే తమ నైతిక బాధ్యత అని స్పష్టం చేశారు. చిన్నతనంలోనే పిల్లలను హాస్టళ్లలో వేయడం వల్ల కుటుంబ సంబంధాలు దెబ్బ తింటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఒంటరిగా పెరిగే పిల్లలు పెద్దయ్యాక తల్లిదండ్రులను వృద్ధాశ్రమాలకు పంపే ప్రమాదం ఉందన్నారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులే తల్లిదండ్రుల స్థానంలో ఉండి పిల్లలకు సరైన మార్గదర్శనం చేయాలని పిలుపునిచ్చారు. ప్రత్యామ్నాయంగా

మిగతా 2వ పేజిలో..



## ఉత్తర తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు

- పొంగిపొర్లుతున్న వాగులు వంకలు
- ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి, ప్రాణహిత నదులు
- మేడిగడ్డ వద్ద వరద ఉధృతితో 85 గేట్లు ఎత్తివేత
- శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు పెరిగిన వరద ఉధృతి
- కడెం జలాశయానికి భారీగా వరదనీరు చేరిక
- భద్రాచలం వద్ద పెరుగుతున్న గోదావరి మట్టం
- ములుగు జిల్లా బొగత జలపాతం సందర్శన నిలిపివేత



హైదరాబాద్,జూలై30 (తరంగాలు ప్రతినిధి) :వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం కారణంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తున్నాయి. అలాగే రానున్న మరో మూడు రోజుల పాటు తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. తెలంగాణ వ్యాప్తంగా

మిగతా 2వ పేజిలో..


## అంగన్‌వాడీ వ్యవస్థ మరింత బలోపేతం

- అంగన్‌వాడీ టీచర్ల నుంచి నేరుగా సలహాల స్వీకరణ
- అధికారులతో సమీక్షించిన మంత్రి సీతక్క

హైదరాబాద్,జూలై30 అంగన్‌వాడీ వ్యవస్థను క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క స్పష్టం చేశారు. అందులో భాగంగా అంగన్‌వాడీ టీచర్ల నుంచి నేరుగా సలహాలు, సూచనలు స్వీకరించేందుకు జిల్లాల వారీగా ప్రత్యేక సదస్సులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖ పనితీరుపై మంత్రి సీతక్క ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్ల సమస్యలను తక్షణమే గుర్తించి వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. టీచర్లు, ఆయాలకు అందించే నూతన యూనిఫామ్‌లను పరిశీలించి, అక్టోబర్ మొదటి వారంలోగా వాటిని సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. అలాగే ప్రస్తుతం 17 ఉన్న శిశు దత్తత కేంద్రాలను విస్తరించి ప్రతి జిల్లాలోనూ ఒక అడాప్షన్ సెంటర్ ఉండేలా చూడాలన్నారు.ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి సంబంధించి ఇప్పటికే 16 జిల్లాల్లో నోటిఫికేషన్లు ఇచ్చామని అధికారులు తెలిపారు.

## రాజ్యసభకు చేరిన ప్రశ్నాపత్రాల లీకేజీ నిరోధక బిల్లు

- లీకులపై కఠిన చర్యల కోసమే బిల్లు అని చెప్పిన మంత్రి
- విద్యార్థులపై లాఠీఛార్జ్‌పై అమిత్ క్షమాపణలు చెప్పాలన్న ఖర్గే



న్యూఢిల్లీ,జూలై30(తరంగాలు ప్రతినిధి) ప్రశ్నపత్రాల లీకేజీ నిరోధానికి ప్రభుత్వం తీసుకొచ్చిన 'పబ్లిక్ పరీక్షల (అనుచిత పద్ధతుల నివారణ) సవరణ బిల్లు 2026' రాజ్యసభ ముందుకు వచ్చింది. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ దీనిని సభలో ప్రవేశపెట్టారు. దీనిపై ఏడు గంటల పాటు చర్చించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా జితేంద్ర సింగ్ మాట్లాడుతూ.. ప్రశ్నపత్రాల లీకులను ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందని, ఏమాత్రం సహించే ప్రసక్తే లేదన్నారు. పిల్లల భవిష్యత్తును ప్రమాదంలో పడేయడాన్ని అనుమతించ బోమన్నారు. దేశంలోని విద్యార్థులు, యువత సంక్షేమాన్ని పరిరక్షించడంలో ప్రభుత్వ నిబద్ధతకు ఈ బిల్లు నిదర్శనమని చెప్పారు. ఈ బిల్లును తీసుకురావడానికి ప్రధాని ఏ మాత్రం ఆలస్యం చేయలేదని కేంద్ర మంత్రి వెల్లడించారు. ఈ సందర్భంగా ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసి ప్రధాని మోదీ కుర్చీ కాపాడారని రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. యాంటీ పేపర్ లీక్ బిల్లుపై మాట్లాడుతూ.. 'నీట్ పేపర్ లీక్ వల్ల చాలా మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారు. పేపర్ లీక్ కాకుండా ప్రభుత్వం ఏమాత్రం ముందస్తు చర్యలు చేపట్టలేదు. 2024లోనే ఈ బిల్లును ఎందుకు తీసుకురాలేదు? దిల్లీలో విద్యార్థుల విషయంలో పోలీసులు వ్యవహరించిన తీరుపై అమిత్‌షా ఎందుకు మౌనంగా ఉన్నారు? ఈ ఘటనకు

మిగతా 2వ పేజిలో..



## నెలకొరిగిన తెలంగాణ ఉద్యమ నేత

**బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కన్నుమూత**

హైదరాబాద్,జూలై30(తరంగాలు ప్రతినిధి) తెలంగాణ ఉద్యమ కారుడు, బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గుండెపోటుతో గురువారం అర్ధరాత్రి 12:51 గంటలకు సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారని వైద్యులు అధికారికంగా

మిగతా 2వ పేజిలో..

# ఉత్తర తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు

గత కొన్ని రోజులుగా ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు నదులు, ఉపనదులు పొంగిపొర్లుతున్నాయి. ముఖ్యంగా తెలంగాణ, మహారాష్ట్రల్లోని ఎగువ ప్రాంతాల్లో వర్షాపాతం తీవ్రమవడంతో గోదావరి, ప్రాణహిత నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో రాష్ట్రంలోని పలు కీలకమైన నీటిపారుదల ప్రాజెక్టుల్లోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతుండటంతో జలాశయాలు సంతరించుకుంటున్న జలకళ రైతుల్లోనూ, ప్రజల్లోనూ తీవ్ర ఆనందాన్ని నింపుతోంది. నిజామాబాద్ జిల్లాలోని ప్రతిష్టాత్మక శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు వరద ఉధృతి క్రమంగా పెరుగుతోంది. ప్రస్తుతం జలాశయంలోకి 12,900 క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తుండగా, ప్రాజెక్టు నీటి నిల్వ 17.103 టీఎంసీలకు చేరింది. కాకతీయ కాలువ ద్వారా దిగువకు 300 క్యూసెక్కుల నీటి విడుదల కొనసాగుతోంది. అలాగే, నిర్మల్ జిల్లాలోని సారంగాపూర్ మండలంలో ఉన్న స్వర్ణ ప్రాజెక్టుకు ఉదయం వేళకు నీటి సామర్థ్యం అర టీఎంసీ దాటి, ఇన్ ఫ్లో దాదాపు 10 వేల క్యూసెక్కులకు చేరింది. నిర్మల్ జిల్లాకే తలమానికమైన కడెం ప్రాజెక్టుకు వరద నీరు విపరీతంగా పోటెత్తుతోంది. ఉదయం 11:00 గంటల సమయానికి కడెం ప్రాజెక్టుకు ఏకంగా 77,442 క్యూసెక్కుల భారీ ఇన్ ఎ÷-లో నమోదు కాగా, పరిస్థితికి అనుగుణంగా అధికారులు 6 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ఇక జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం వద్ద ప్రాణహిత, గోదావరి ఉభయ నదులు పరవళ్లు తొక్కుతూ ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. అక్కడ నీటిమట్టం 6.320 మీటర్ల ఎత్తులో మెట్ల వద్దకు చేరడంతో తీరం కొత్త రూపు సంతరించుకుంది. గోదావరి జలాలు పోటెత్తడంతో కాళేశ్వరం ప్రాజెక్ట్ లోని మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ కి ఇన్ ఫ్లో భారీగా పెరిగింది. ఎన్డీఎస్ఏ సూచనలను పాటిస్తూ అధికారులు బ్యారేజ్ కి చెందిన మొత్తం 85 గేట్లను ఎత్తి ఉంచారు. ప్రస్తుతం అక్కడ ఇన్‌ఫ్లో, అవుట్ ఫ్లో సమంగా 1,01,530 క్యూసెక్కులుగా కొనసాగు తుండటంతో గోదావరి ప్రవాహం దిగువకు వేగంగా పయనిస్తోంది. ప్రాజెక్టుల్లో క్రమంగా నీటి నిల్వలు పెరుగుతుండటంతో నీటిపారుదల శాఖ అధికారులు పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురియ నుండటంతో 9 జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. ఉమ్మడి కరీంనగర్, భూపాలపల్లి, ములుగు జిల్లాలకు భారీ వర్షాల నేపథ్యంలో 6 జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. భారీ వర్షాలకు ఉత్తర తెలంగాణతో పాటు నిజామాబాద్ జిల్లాలోని చెరువులు, కుంటలు అలుగుపోస్తున్నాయి. వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. వర్షాలను దృష్టిలో పెట్టుకొని జగిత్యాల జిల్లాలో పాఠశాలలకు సెలవను ప్రకటించారు. ఈ సీజన్‌లో తొలిసారిగా జూరాల ప్రాజెక్ట్ గేట్లను ఎత్తి దిగువకు నీటిని వదలారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. భద్రాచలం వద్ద గోదావరి ప్రవాహం క్రమంగా పెరుగుతోంది. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీటితోపాటు,

పరివాహక ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు గోదావరిలో నీటిమట్టం పెరుగుతోంది. గురువారం ఉదయానికి 27 అడుగులకు చేరింది. నీటిమట్టం ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. నిర్మల్ జిల్లా వ్యాప్తంగా వర్షాలు దంచికొడుతున్నాయి. భారీ వర్షాలకు కడెం ప్రాజెక్టుకు వరద పోటెత్తున్నది. దీంతో అప్రమత్తమైన ప్రాజెక్టు అధికారులు ప్రాజెక్టు 6 వరద గేట్లు ఎత్తి దిగువకు నీటిని వదులుతున్నారు. ఇన్ ఫ్లోగా ప్రాజెక్టులోకి 77,442 క్యూసెక్కుల వరదనీరు వచ్చి చేరుతుండటంతో ప్రాజెక్టు 6 వరద గేట్లు 10 ఫీట్లు గేట్లు ఎత్తి అవుట్ ఎ÷-లోగా 67, 000 క్యూసెక్కుల నీటిని దిగవనున్న గోదావరిలోకి అధికారులు వదులుతున్నారు. కడెం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 700 అడుగులు 3.495 టీఎంసీలు కాగా ప్రస్తుత నీటి మట్టం 693.725 అడుగులు 2.212 టీఎంసీలలో ప్రాజెక్టు నీటి సామర్థ్యం కొనసాగుతుంది. కడెం ప్రాజెక్టు పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రవాహ ప్రాంతాలకు ఎవరు కూడా వెళ్లకూడదని ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ప్రవీణ్ కుమార్ సూచించారు. కడెం ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అవసరమైతేనే బయటకు రావాలని అధికారులు కోరారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. చెరువులు మత్తడి పారుతున్నాయి. ఆదిలాబాద్ సహా ఇంద్రవెల్లి, తలమడుగు మండలాల్లో భారీ వర్షం కురుస్తోంది. ఉట్నూరు, నార్నూరు, జైనూరు మండలాల్లో రాత్రి నుంచి కురుస్తున్న వర్షానికి నర్సాపూర్, శాంతాపూర్ వాగులు పొంగాయి. దీంతో ఆయా ప్రాంతాలకు రాకపోకలు నిలిచిపోయాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం అంబటిపల్లి గ్రామంలో ఉన్న మేడిగడ్డ బ్యారేజ్‌కి వరద ప్రవాహం పోటెత్తుతుంది. గురువారం బ్యారేజ్ వద్ద 81,060 క్యూసెక్కుల వరద ప్రవాహం రాగా బ్యారేజ్‌లోని 85 గేట్లు ఎత్తి అంతే మొత్తంలో వరదనీటిని భారీ నీటిపారుదల శాఖ అధికారులు దిగువకు విడుదల చేస్తున్నారు. గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా బ్యారేజీకి వరద ప్రవాహం మరింత పెరుగుతుందని, లోతట్టు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. అవసరమైతే తప్ప బయటకు రావొద్దని హెచ్చరించారు. ములుగు జిల్లా వాజేడు మండలం లో కురుస్తున్న భారీ వర్షానికి చీకుపల్లి అటవీప్రాంతంలో ఉన్న తెలంగాణ నయాగర బొగత జలపాతం ఉప్పొంగింది. జలపాతం ముందు ఉన్న సెల్ఫీ వ్యూ పాయింట్‌పై నుంచి స్విమ్మింగ్ పూల్ మీదుగా ఉధృతంగా ప్రవహించింది. దీంతో బొగత సందర్శనకు అటవీశాఖ అధికారులు మధ్యాహ్నం నుంచి అనుమతి నిలిపివేశారు. తాము టికెట్ తీసుకొని లోపలకు వెళ్లగా అనుమతి లేదని బయటకు పంపించారని, టికెట్ డబ్బులు ఇవ్వాలని అడిగినా అధికారుల నుంచి సమాధానం కరువైందని కొందరు పర్యాటకులు ఆరోపించారు. ఈ విషయంపై ఇన్‌చార్జి రేంజ్ అధికారి నరేందర్‌ను అడగగా అలాంటిదేమీ లేదని, జలపాతం వీక్షించిన తర్వాతే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బయటకు పంపించామని తెలిపారు. ఉదయం 6 గంటల వరకు రాష్ట్ర వ్యాప్తంగా నమోదయిన వర్షపాతం వివరాలు ఇలావున్నాయి. వాజేడులో అత్యధికంగా వాజేడులో 16.5 సెం.మీ. ఏటూరునాగారం, 15.2, సర్వాయిపేటలో 14.3, జైపూర్‌లో 14 సెం.మీ, బెజ్జూరులో 14, సెం.మీ., కన్నాయిగూడెంలో 13 సెం.మీ., వెంకటాపురం, 12.6, ముత్తారం, మహదేవ్‌పూర్ లో 12.2 సెం.మీ., నస్పూర్ 11.8 సెం.మీ. ఆసిఫాబాద్‌లో 11.3 సెం.మీ., సింగరేణి(రెబ్బన)లో 11.2 సెం.మీ., కాగజ్‌నగర్, మేడారంలో 10.6 సెం.మీ., సిర్పూర్(టి)లో 10.5 సెం.మీ., కౌతాలంలో 104, కాటారంలో 10.3, నెన్నెలలో 10.3 సెం.మీ. వర్షపాతం నమోదయింది.

## తెలంగాణ విద్యారంగం బలోపేతానికి కృషి

, ప్రతి మండలాన్ని ఒక క్లస్టర్‌గా తీసుకుని విద్యా ప్రణాళికలు తయారు చేయాలని సూచించారు. విద్యాబోధనలో అంతర్జాతీయ ప్రమాణాలు అందించేందుకు ఏటా 10 నుండి 12 మంది ఉపాధ్యాయులను 'స్టడీ లీవ్'పై విదేశాలకు పంపిస్తామని ప్రకటించారు. టీచర్ల ప్రమోషన్లు, బదిలీల బాధ్యతను తానే చూసుకుంటానని, అడగకుండానే ఒకటో తేదీన జీతాలు వేస్తున్నామని గుర్తుచేశారు. ఇదే క్రమంలో తన రాజకీయ ప్రస్థానంపై స్పందిస్తూ 2034 వరకు నేనే సీఎంగా ఉంటాను, ఎలాంటి సందేహాలు వద్దని ధీమా వ్యక్తం చేశారు. దీనిపై ఎవరూ ఎలాంటి అనుమానాలు, డౌట్లు పెట్టుకోవాల్సిన అవసరం లేదని ధీమా వ్యక్తం చేశారు. ఫిన్‌లాండ్, జర్మనీ పర్యటన ముగించుకుని వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి ఉపాధ్యాయుల బృందంతో ఇవాళ ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ లో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ భేటీలో సీఎం మాట్లాడుతూ.. ప్రభుత్వ నిర్వహణలో తాము మానవత్వంతో వ్యవహరిస్తూ, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులతో మాట్లాడిన సీఎం, వారి సమస్యల పరిష్కార బాధ్యతను పూర్తిగా తానే తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రమోషన్లు, బదిలీలు ఇంటికే వస్తాయని, ఉపాధ్యాయులు కేవలం విద్యార్థుల భవిష్యత్తు, బడులలో సౌకర్యాల పైనే దృష్టి పెట్టాలని కోరారు. ఐఏఎస్ అధికారులనైనా సులభంగా బదిలీ చేయవచ్చని, కానీ టీచర్ వ్యవస్థ అత్యంత శక్తివంతమైనదని కొనియాడారు. బడులలోని పిల్లల సమస్యలపై తనతో చర్చలకు రావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ బడులలో చదివితే ఏం అవుతావు?' అని ఎవరైనా అడిగితే, 'తెలంగాణ సీఎం అవుతాను' అని పిల్లలు ధైర్యంగా చెప్పాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. తాను స్వయంగా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకుని, ఎలాంటి మంత్రి పదవి అనుభవం లేకపోయినా ఈరోజు సమర్థవంతంగా రాష్ట్రాన్ని పాలిస్తున్నానని గుర్తుచేశారు. ఇటీవల తాను హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో చదువుకున్నానని చెబుతూ, కేవలం తెలివి ఉంటే సరిపోదని, క్రమశిక్షణే మనిషిని ఉన్నత స్థానంలో నిలబెడుతుందని నొక్కి చెప్పారు. ఉపాధ్యాయులు అడగకపోయినా 2024 జనవరి నుంచి ప్రతినెల ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తున్నామని, అవుట్‌సోర్సింగ్ సిబ్బందికి కూడా సమయానికి వేతనాలు ఇస్తున్నామని స్పష్టం చేశారు. అలాగే హాస్టళ్లలో డైట్, కాస్మోటిక్ ఛార్జీలను సైతం పెంచామని వివరించారు. అమెరికాపైనే కాకుండా జర్మనీ, జపాన్ వంటి దేశాల వైపు దృష్టి సారించాలని, భాష అనేది కేవలం ఒక సంభాషణ మాధ్యమం మాత్రమేనని పేర్కొన్నారు. ప్రతి ఆరు నెలలకొకసారి ఉపాధ్యాయ సంఘాలతో సమావేశమై సమస్యలు పరిష్కరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఇకపోతే ప్రధానమంత్రి నరేంద్రమోదీ అప్పులు ఎక్కువగా చేశారని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. అందరూ ప్రధాన మంత్రుల కంటే మోదీ అప్పులు ఎక్కువ చేశారని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి 2014 వరకూ రూ.51లక్షల కోట్ల అప్పు ఉందని వివరించారు. 2014 నుంచి ఇప్పటివరకు ప్రధాని రూ.151లక్షల కోట్ల అప్పులు చేశారని తెలిపారు. విమర్శలు గుర్తు చేసుకుంటూ ఉంటే మనం మనుగడ సాధించలేమని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రామచందర్ రావుకి సీఎం రేవంత్‌రెడ్డి కౌంటర్ ఇచ్చారు. విద్యావ్యవస్థ తమ హయాంలో బలపడిందని తెలిపారు. 28వ స్థానంలో ఉన్న మన రాష్ట్రం ఇప్పుడు దేశంలో 18వ స్థానానికి చేరిందని వ్యాఖ్యానించారు. తాను ఎందుకు రాజీనామా చేయాలని ప్రశ్నించారు. విద్యాశాఖకు మంత్రి లేరని.. తాను రాజీనామా చేయాలని ప్రతిపక్షాల నేతలు అంటున్నారని అన్నారు. విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్, లంచ్, స్నాక్స్ పెట్టినందుకు రాజీనామా చేయాలా అని ప్రశ్నించారు. తాను కూడా మెళకువలు నేర్చుకోవడానికి హార్వర్డ్ వెళ్లానని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు.

## సోషల్ మీడియాలో ప్రధాని రాజీనామా లేఖ

ఉన్న లేఖ పూర్తిగా ఫేక్. తప్పుడు పత్రాలు, నకిలీ మెసేజ్ల ద్వారా ప్రజల్లో గందరగోళం సృష్టించడం, తప్పుగా ప్రచారం చేయడం, కొన్ని సందర్భాల్లో ఆర్థిక మోసాలకు పాల్పడటం జరుగుతుంది' అని తెలిపింది. వైరల్ పోస్టులను ఆధారంగా చేసుకుని వ్యక్తిగత, ఆర్థిక వివరాలను షేర్ చేసుకోవద్దని, పెట్టుబడుల వంటి నిర్ణయాలు తీసుకోవద్దని పౌరులకు సూచించింది పీఐబీ. అనుమానాస్పద పోస్టులు, నకిలీ పత్రాలు కనిపిస్తే పీఐబీ ఫ్యాక్ట్ చెక్ బృందానికి వాట్సాప్ లేదా ఈ-మెయిల్ ద్వారా ఫిర్యాదు చేయాలని కోరింది. కృత్రిమ మేధ ఆధారిత నకిలీ కంటెంట్, ఫోర్జరీ పత్రాలు పెరుగుతున్న నేపథ్యంలో ఏ సమాచారాన్నైనా అధికారిక వర్గాలు ధ్రువీకరించాకే నమ్మాలని అధికారులు సూచిస్తున్నారు.

## రాజ్యసభకు చేరిన ప్రశ్నాపత్రాల లీకేజీ నిరోధక బిల్లు

ఆయన బాధ్యత వహించాల్సిందేనని అన్నారు. నీట్ ప్రశ్న పత్రం లీక్, విద్యా వ్యవస్థలో సంస్కరణల కోసం ఆందోళనకు దిగిన వారిపై పోలీసులు లాఠీఛార్జ్ చేశారని మల్లికార్జున ఖర్గే ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులపై బాష్పవాయువు కూడా ప్రయోగించారని తెలిపారు. పోలీసుల తీరుపై కేంద్రం హోం శాఖ మంత్రి అమిత్ షా ఎందుకు మౌనంగా ఉన్నారని ఆయన ప్రశ్నించారు. ఇంతటి దారుణ ఘటనకు అమిత్ షాదే బాధ్యత అని స్పష్టం చేశారు. దీనిపై ఇంతవరకు అమిత్ షా ఎలాంటి ప్రకటన చేయలేదంటూ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఢిల్లీ ఘటనపై నోరు విప్పి మాట్లాడాలంటూ కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను ఖర్గే డిమాండ్ చేశారు. పేపర్ లీక్ వల్ల విద్యార్థులు నష్టపోవాలా? అని కేంద్రాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. నీట్ పేపర్ లీక్ కారణంగా.. చాలామంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## నెలకొరిగిన తెలంగాణ ఉద్యమ నేత



ప్రకటించారు. నల్లబెల్లి మండలానికి చెందిన ఆయన విద్యార్థి దశలో ఎన్ఎస్‌యూఐలో చేరి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా, నల్లబెల్లి మండల, దుగ్గొండి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేసి 2001లో టీఆర్ఎస్ ఆవిర్భావంలోనే పార్టీలో అడుగుపెట్టారు. అదే ఏడాది జరిగిన జడ్పీటీసీ ఎన్నికల్లో నల్లబెల్లి నుంచి గెలుపొంది జడ్పీ ఫ్లోర్ లీడర్‌గా, జడ్పీ చైర్మన్‌కు అత్యంత సన్నిహితుడిగా వాటర్‌షెడ్, మహిళా సంఘాల బలోపేతానికి కృషి చేశారు. 2004 నుంచి 2013 వరకు ఉమ్మడి వరంగల్ జిల్లా టీఆర్ఎస్ అధ్యక్షుడిగా, 2006 నుంచి 2014 వరకు పొలిట్‌బ్యూరో సభ్యుడిగా, జిల్లా ఇంచార్జ్‌గా వ్యవహరిస్తూ తెలంగాణ ఉద్యమానికి సారథ్యం వహించారు. వరంగల్‌లో జరిగిన మహాగర్జన సభకు అధ్యక్షత వహించడంతో పాటు కెసిఆర్ నిరాహార దీక్ష, ఉప ఎన్నికలు, ఉద్యమంలోని ప్రతి కీలక సందర్భంలో జిల్లాకు పెద్ద దిక్కుగా నిలిచారు. 2014లో నర్సంపేట నుంచి పోటీ చేసి ఓడినప్పటికీ పార్టీని వీడకుండా కార్యకర్తలను కాపాడుకున్నారు. ఆయన నిరంతర కృషికి ఫలితంగా 2018లో 16,949 ఓట్ల మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపొంది, శాసనసభలో పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యుడిగా, తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్‌గా నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుకు కృషి చేశారు. 2023 ఎన్నికల్లో ఓటమి తర్వాత కూడా ప్రజల మధ్య ఉంటూ పార్టీని బలోపేతం చేశారు. సుదర్శన్ రెడ్డి మృతివార్తతో అభిమానులు, కార్యకర్తలు, బంధువులు తీవ్ర విషాదంలో మునిగిపోగా, యశోద ఆసుపత్రి వద్ద పెద్ద సంఖ్యలో చేరిన అభిమానులు కన్నీరుమున్నీరయ్యారు. ఆయన మృతికి బిఆర్ఎస్ అధినేత కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావుతో పాటు మంత్రులు సీతక్క, పొంగులేటి తదితరులు సంతాపం తెలిపారు. లాల్ సలాం కామ్రేడ్, తెలంగాణ చరిత్రలో నీకు ఓ ప్రత్యేక పేజీ ఉంటుంది.

## వాయుగుండం ప్రభావంతో భారీ వర్షాలు

ఉంటూ పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గురువారం రెవెన్యూ, విపత్తు నిర్వహణ (డిజాస్టర్ మేనేజ్‌మెంట్) అధికారులతో మంత్రి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో గడచిన రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు, రాబోయే రెండు రోజుల్లో కురిసే వర్షాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. వర్షాల ప్రభావం ఎక్కువగా ఉన్న జిల్లాల్లో పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి. వాగులు, వంకలు, చెరువులు, జలాశయాల వద్ద ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలి. ప్రమాదకర ప్రాంతాల్లోని ప్రజలను అప్రమత్తం చేస్తూ, అవసరమైతే వెంటనే సురక్షిత ప్రాంతాలు లేదా పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు, పోలీస్, రెవెన్యూ, పంచాయతీరాజ్, మున్సిపల్, విద్యుత్, నీటిపారుదల, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి. ఎక్కడైనా అత్యవసర పరిస్థితులు ఏర్పడితే తక్షణమే స్పందించి సహాయక చర్యలు అందించాలని సూచించారు. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా రవాణా, విద్యుత్, తాగునీటి సరఫరాకు ఆటంకం కలగకుండా చూడాలి. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా(హైడ్రా, జిహెచ్ ఎంసీ, ట్రాఫిక్ పోలీసులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజల సాధారణ జీవనానికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. నాలుగు రోజుల క్రితం వరకు రాష్ట్రంలో 30శాతం మేర ఉన్న వర్షపాతం లోటు, గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో భర్తీ అయి దాదాపు సాధారణ స్థాయికి చేరుకుందని మంత్రి తెలిపారు. వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం గురు, శుక్రవారాల్లో రాష్ట్రంలో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వివిధ జిల్లాలకు అలర్టులు జారీ అయ్యాయని మంత్రి తెలిపారు. ఆదిలాబాద్, కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశామని అలాగే నిజామాబాద్, కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేశామని తెలిపారు. వచ్చే రెండు రోజుల్లో భారీ వర్షాలు కురిసే జిల్లాలపై ప్రధానంగా దృష్టి సారించాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముందస్తుగానే చర్యలు తీసుకోవాలని ఆయా జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.

## కూరగాయల సాగును ప్రోత్సహించండి




హైదరాబాద్,జూలై30: రాష్ట్రంలో కూరగాయల సాగును ప్రోత్సహించేందుకు వ్యవసాయ శాఖతో కలిసి అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఇందుకు అవసరమైన విత్తనాలను సబ్సిడీపై అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్న భోజనాన్ని అందించేందుకు కొత్తగా నిర్మిస్తున్న సెంట్రలైజ్డ్ కిచెన్ పరిసర ప్రాంతాల్లో ఎక్కువ దృష్టి పెట్టాలన్నారు. ఆర్గానిక్ పద్ధతిలో కూరగాయలు, ఇతర పంటలను సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. రైతులు పండించిన పంటలను నేరుగా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ శాఖ నుంచి ఎక్స్టెన్షన్ అధికారులను నియమించి, సంబంధిత విభాగాల్లో రైతులకు అవగాహన కల్పించాలన్నారు. గురువారం ఎంసీఆర్ హెచ్‌ఆర్డీలోని బోధి పెవిలియన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఎల్ నినో పరిస్థితుల ప్రభావంపై నిపుణుల కమిటీ నివేదికను సమర్పించింది. నివేదికలో కమిటీ ప్రభుత్వానికి పలు కీలక సూచనలు చేసింది. తెలంగాణలో ప్రస్తుత ఎల్ నినో పరిస్థితుల ప్రభావం, అత్యవసర కార్యాచరణ ప్రణాళికపై నివేదికలో ప్రస్తావించింది. రాష్ట్రంలో తగినంత వర్షపాతం నమోదు కాకపోవడంతో వ్యవసాయంపై తీవ్ర ప్రభావం పడిందని తెలిపింది. ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను ప్రోత్సహించాలని పేర్కొంది. గ్రామాలవారీగా అత్యవసర ప్రణాళికలు రూపొందించి పప్పు ధాన్యాలు, నూనె గింజలు, చిరు ధాన్యాలు, కూరగాయల పంటలను ప్రోత్సహించాలని తెలిపింది. 75శాతం సబ్సిడీతో ఈ పంటలకు సంబంధించిన విత్తనాలను అందించాలని, ప్రత్యామ్నాయ పంటలకు కొత్త రుణాలు మంజూరు చేయాలని కమిటీ సూచించింది. గత ఏడాది ఈ సీజన్ లో 79.49 లక్షల ఎకరాలు సాగవగా, ఈ ఏడాది 74.56 లక్షల ఎకరాలు మాత్రమే సాగయ్యాయని పేర్కొంది. పత్తి పంట 45 లక్షల ఎకరాలు, సోయాబీన్ 3.62 లక్షల ఎకరాలు, వరి 14.92 లక్షల ఎకరాల విస్తీర్ణంలో ప్రధాన పంటల సాగు ఉందని నివేదికలో తెలిపింది. ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో 75 నుంచి 90శాతం సబ్సిడీ అందించి డ్రిప్, స్పిం÷-రక్లర్ సాగు పద్ధతులను ప్రోత్సహించాలని సూచించింది. పశుగ్రాస విత్తనాలు సబ్సిడీపై అందించి? పశు గ్రాస సాగును ప్రోత్సహించాలని, సాగునీటి కోసం నిరంతర విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా చూడాలని తెలిపింది. వ్యవసాయ విశ్వవిద్యాలయాల శాస్త్రవేత్తల ద్వారా రైతులకు సాంకేతిక సూచనలు అందించాలంది. హైదరాబాద్ పరిసర గ్రామాల్లో కూరగాయల సాగును ప్రోత్సహిస్తూ రైతు బజార్లకు రవాణా సౌకర్యం కల్పించాలని నివేదికలో పేర్కొంది. గ్రామీణ ప్రాంతాల్లో డైరీ యూనిట్లను స్థాపించేందుకు ఆర్థిక సహాయం అందించాలని, అత్యవసర చర్యల అమలును పర్యవేక్షిం చేందుకు గ్రామస్థాయి బృందాలను ఏర్పాటు చేయాలని తెలిపింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ జి.చిన్నారెడ్డి, నిపుణుల కమిటీ సభ్యులు పాల్గొన్నారు. రాష్ట్రంలో నెలకొన్న ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొని వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధక, సాగునీరు, గ్రామీణాభివృద్ధి తదితర రంగాలను పరిరక్షించేందుకు రూపొందించిన రాష్ట్ర స్థాయి సమగ్ర కార్యాచరణ నివేదికను నిపుణుల కమిటీ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి గురువారం ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డికి బోధి సెంటర్ లో అందజేశారు.

## వందేమాతరం గీతానికి పార్లమెంట్ ఆమోదం

అవమానించడం నేరంగా పరిగణించేలా నేషనల్ ఆనర్ యాక్ట్-1971 చట్టంలో మార్పుల కోసం కేంద్రం తాజా బిల్లును తీసుకొచ్చిన విషయం తెలిసిందే. రాజ్యాంగం, జాతీయ జెండా, జాతీయ గీతాన్ని అవమానించిన వారికి ప్రస్తుతం గరిష్ఠంగా మూడేళ్ల వరకూ జైలు శిక్ష, జరిమానా విధించే అవకాశం ఉంది. ఇకపై జాతీయ గేయాన్ని అవమానించిన వారికి కూడా ఇదే శిక్ష పడేలా చట్టంలో మార్పులు చేశారు. స్వాతంత్ర్య ఉద్యమంలో దేశ ప్రజల్లో స్ఫూర్తి నింపిన ఈ గేయాన్ని రచించి 150 ఏళ్లు పూర్తైన నేపథ్యంలో కేంద్రం ఈ గేయానికి మరిన్ని రక్షణలు కల్పిస్తూ తాజా బిల్లును తీసుకొచ్చింది. బంకిమ్ చంద్ర ఛటర్జీ 1875లో ఈ గేయాన్ని రచించారు. ఆనంద్‌మఠ్ నవలలో భాగంగా తొలిసారి 1882లో ఈ గేయం ప్రచురితమైంది. ఇక ప్రభుత్వ కార్యక్రమాల్లో జాతీయ గేయం ఆలాపనకు సంబంధించి కేంద్రం ఇటీవల రాష్ట్రాలకు నూతన మార్గదర్శకాలను కూడా జారీ చేసింది. రాజ్యసభలో ఈ బిల్లును జులై 24న ప్రవేశపెట్టగా జులై 29న ఆమోదం లభించింది. నేడు లోక్‌సభ కూడా బిల్లుకు ఆమోదం తెలిపింది. నీట్ పేపర్ లీక్ వ్యతిరేకంగా ప్రతిపక్షాల నిరసనల నడుమ రెండు సభల్లోనూ బిల్లుకు ఆమోదం లభించింది.

THARANGALU DAILY NEWS
శుక్రవారం, 31 జూలై, 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నూతన బోర్‌వెల్ ప్రారంభించిన భరత్ సింహారెడ్డి



**కుత్బుల్లాపూర్ జులై 30 ( తరంగాలు )**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్,కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మాజీ కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డి కి సమర్పించిన వినతిపత్రానికి సానుకూలంగా స్పందించిన మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ విద్యార్థుల సౌకర్యార్థం ఎంపీ లాడ్స్ నిధుల ద్వారా మంజూరు చేసిన నూతన బోర్‌వెల్‌ను గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులకు స్వచ్ఛమైన నీటి సౌకర్యం కల్పించేందుకు ఎంపీ లాడ్స్ నిధులు మంజూరు చేసిన ఈటల రాజేందర్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ బోర్‌వెల్ ద్వారా విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బందికి స్వచ్ఛమైన నీటి సౌకర్యం అందుబాటులోకి రావడం సంతోషకరమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఆయన తెలిపారు.


## హజ్ ఘర్ జల మహోత్సవ కార్యక్రమం



**జఫర్గడ్ ప్రతినిధి, జులై 30,(తరంగాలు)**:మండలం లోని షాపెల్లి గ్రామంలో హజ్ ఘర్ జల మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది . మిషన్ భగీరథ నీరు ఏ విధంగా ఫిల్టర్ చేయడం జరుగుతుంది.మిషన్ భగీరథ నీరు తాగడం వల్ల కలిగే ప్రయోజనాలను ఆర్ డబ్ల్యూ యస్ ఏ ఈ ప్రజలకు వివరించడం జరిగింది .అనంతరం వాటర్ మెన్ ని సన్మానించడం సన్మానించారు .ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాళ్లపల్లి సుభాష్ చంద్రబోస్,ఆర్ డబ్ల్యూ యస్ ఎఈ సుకన్య,, పంచాయతీ కార్యదర్శి చలపతి, ఉప సర్పంచ్ మమతా రాజు, వార్డు సభ్యులు లలిత, ప్రభాకర్, ఊకంటి పద్మ, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది

## పీఆర్‌టీయూ కుత్బుల్లాపూర్ మండల నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

• అధ్యక్షులుగా సొంటెపు సుభాష్ యాదవ్



**కుత్బుల్లాపూర్ జులై 30 ( తరంగాలు )**
పీఆర్‌టీయూ కుత్బుల్లాపూర్ మండల సర్వసభ్య సమావేశంలో మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గంలో అధ్యక్షులుగా సొంటెపు సుభాష్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా దోమ రాఘవేందర్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులుగా భాస్కర్, ఎస్. భాస్కర్, మహిళా అసోసియేట్ అధ్యక్షులుగా పుణ్యవతి, మాధవి, ఉపాధ్యక్షులుగా వెంకటయ్య, అనిల్ కుమార్, మహిళా ఉపాధ్యక్షులుగా పద్మావతి, అంజనా కుమారి, కార్యదర్శులుగా శ్రీనివాస్ రెడ్డి, మురళి, గోపాల్, శిరీష, చంద్రకళ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు ఎరుకల రామేశ్వర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షుడు సొంటెపు సుభాష్ యాదవ్ మాట్లాడుతూ, తనపై మరోసారి నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణతో పాటు వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఏఐఎఫ్‌టీఓ ప్రెస్ సెక్రటరీ త్రివేణి, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లు, రాష్ట్ర, జిల్లా బాధ్యులు, ఎల్ఎఫ్ఎల్ హెడ్‌మాస్టర్లు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని నూతన కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలిపారు.

## శ్రీ మత్స్యగిరి దేవస్థానం నూతన చైర్మన్ ని సన్మానించిన ఎంపీడీవో

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్ సి జూలై 30 తరంగాలు**
వలిగొండ మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీవో జి. జలందర్ రెడ్డి,శ్రీ మచ్చ గిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థాన నూతన ఆలయ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన తుమ్మల శ్రీనివాస్ ని నర్సయ్యగూడెం గ్రామంలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి,పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా తుమ్మల శ్రీనివాస్ కి దీర్ఘాయుష్షు, ఆయురారోగ్యాలు, మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఎంపీడీవో హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ పసల జ్యోతి,గ్రామ పంచాయతీ కార్యదర్శి బి. సుజాత పాల్గొని నూతన ఆలయ కమిటీ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపారు



# వనమహోత్సవ జలసిరి కార్యక్రమాల్లో పాల్గొన్న సర్పంచ్ అన్నం స్వప్న బ్రహ్మారెడ్డి





**జఫర్గడ్ ప్రతినిధి జులై 30,(తరంగాలు)**: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా, స్థానిక సర్పంచ్అన్నం స్వప్న బ్రహ్మారెడ్డి జి తమ్మడపల్లి గ్రామం లో ఉపాధి హామీ కూలీల సమక్షంలో మొక్కలు నాటి ఈ కార్యక్రమాన్ని ఘనంగాప్రారంభించారు.అనంతరం జలసిరి కార్యక్రమంలో భాగంగా, గ్రామంలో నూతనంగా నిర్మించనున్న 'ఫార్మ్ పండ్' నిర్మాణానికి సర్పంచ్ శంకుస్థాపన చేస్తూ ముగ్గు పోశారు.
ఈ కార్యక్రమాలలో ఎంపీడీఓ ఎంపీవో ఈసీ ఉపసర్పంచ్ శ గంగరాజు , పంచాయతీ కార్యదర్శి, టెక్నికల్ అసిస్టెంట్ , ఫీల్డ్ అసిస్టెంట్ , వివిధ వార్డుల సభ్యులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన గ్రామసభలో గ్రామాభివృద్ధి, ప్రజల ఆరోగ్యం, రక్షణను దృష్టిలో ఉంచుకొని ఏకగ్రీవంగా క్రింది కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది.గుట్కా, తంబాకు, గంజాయి నిషేధ కమిటీ గ్రామంలో మాదకద్రవ్యాలు, పొగాకు ఉత్పత్తుల విక్రయాలు వినియోగాన్ని అరికట్టడానికి కోతుల నివారణ కమిటీ గ్రామంలో కోతుల బెడద నుండి పంటలను, ప్రజలను కాపాడే చర్యలు చేపట్టడానికి ప్రభుత్వ పాఠశాలల ఫుడ్ ఇన్స్పెక్షన్ కమిటీ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన నాణ్యతను నిరంతరం పరిశీలించడానికి గ్రామ శ్రేయస్సు కోసం చేపట్టిన ఈ కార్యక్రమాలకు కమిటీల ఏర్పాటుకు గ్రామస్తులు పూర్తి సహకారం అందించాలని ఈ సందర్భంగా ప్రతినిధులు కోరారు.



# సోక్ పిట్ల నిర్మాణ పనులు ప్రారంభించిన ఎంపీడీవో





**యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్సి జూలై 30 తరంగాలు**
వలిగొండ మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీవో జి. జలందర్ రెడ్డి నాగారం గ్రామాన్ని సందర్శించి,జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో రెండు సోక్‌పిట్ల నిర్మాణ కార్యక్రమాన్ని అమలు చేయడంలో భాగంగా సోక్‌పిట్ల నిర్మాణ పనులకు ప్రారంభోత్సవం చేసి,నిర్మాణ స్థలాలను మార్కింగ్ చేశారు. మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామానికి రెండు చొప్పున సోక్‌పిట్ల నిర్మాణ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఎంపీడీవో తెలిపారు.ఈ కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేసి, గ్రామాల్లో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచే దిశగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.అనంతరం వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న మొక్కల నాటకం ఫిట్టింగ్ ప్లాంటింగ్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి,నిర్దేశించిన గడువులోగా లక్ష్యాలను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.సోక్‌పిట్ల నిర్మాణ పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ, నాణ్యత ప్రమాణాలను పాటించి వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించారు.
ఈ సందర్భంగా ఎంపీడీవో గ్రామస్తులకు ఎల్-నినో ప్రభావం,వాతావరణంపై దాని ప్రభావాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మహమ్మద్ సలీం పాషా, గ్రామ పంచాయతీ కార్యదర్శి అశ్విని, టెక్నికల్ అసిస్టెంట్లు,ఫీల్డ్ అసిస్టెంట్లు,సంబంధిత అధికారులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# వినియోగదారుల హక్కుల పరిరక్షణ అవగాహనలో గంధం బద్రీనాథ్

**కుత్బుల్లాపూర్ జులై 30 ( తరంగాలు )**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం లో వినియోగదారుల హక్కుల పరిరక్షణ మండలి అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కన్స్యూమర్ సిబ్బంది కార్యక్రమంలో మాట్లాడుతూ, పెట్రోల్ బంకులలో డీజిల్ పోపించుకునే తప్పుడు జీరో చూసుకుని కొట్టించుకోవాలని అదేవిధంగా పెట్రోల్ బంకులలో వాష్రూమ్స్ మంచిగా ఉన్నాయా లేదా బైకులకు కారులకు ఫ్రీ ఎయిర్ గాలి కొడుతున్నారా లేదా ఏ వస్తువు తీసుకున్న బిల్లు తీసుకోవాలని వాటిని ఇవ్వకపోతే మీరు ప్రూఫ్ ఏదైనా తీసుకుని కన్స్యూమర్ రైట్స్ కౌన్సిల్ కి కంప్లైంట్ చేయవచ్చని అన్నారు ఏ వస్తువు తీసుకున్న నాణ్యత ఉందా లేదా అని పరిశీలించి తీసుకోవాలని అన్నారు అదేవిధంగా ప్రజలకు ఏ సమస్య వచ్చినా కన్స్యూమర్ సర్వీసును ఉపయోగించుకోవాలని అన్నారు. అదేవిధంగా బాచుపల్లి అండ్ నిజాంపేట్, కు గంధం బద్రి నాథ్ ని ఇంఛార్జ్ గా రీగ్రేడ్ చేశారని, వినియోగదారుల హక్కులు. ఏదైనా సమస్య వస్తే టు బిహెచ్కె లో ఉన్నటువంటి గంధం బద్రీనాథ్



సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హేమలత, రేవంత్, రత్న రాజ్, శిరీశా రెడ్డి, బాల బ్రహ్మాచారి, నంద కుమార్, నర్సింహ గౌడ్, బాలకృష్ణ, కృష్ణాచారి, మల్లేష్, చందర్ , అలీ, దమయంతి జైన, ప్రమీల, శ్రీకాంత్, సత్యరునారాయణ, యాదగిరి, బాలాజీ, రాము, హరి ప్రసాద్, డేవిడ్ రాజ్, డబల్ బెడ్ రూమ్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 10న జైల్ భరోను జయప్రదం చేయండి



**జఫర్గడ్ జులై 30,(తరంగాలు ):**కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక కర్షక వ్యతిరేక విధానాలకు కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా ఆగస్టు 10న దేశవ్యాప్తంగా జరుగు కార్యక్రమాన్ని మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలను వేలాదిగా కదిలి చట్టాలను హక్కులను రక్షించుకోవాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు,ఎ ఐ కే యస్ జిల్లా కార్యదర్శి భూక్య చందు నాయక్ పిలుపునిచ్చారు.గురువారం నాడు మండల కేంద్రంలో ఆర్యవైశ్య భవన్ లో ప్రజాసంఘాల సిఐటియు, తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘాల మండల కమిటీల ఆధ్వర్యంలో ఆయా సంఘాల సీఐటీయూ మండల కన్వీనర్ గుండెబోయిన రాజు, ఏఐకేఎస్ మండల అధ్యక్షులు రాయపురం బిక్షపతి అధ్యక్షతన జరిగిన మండల సదస్సులో ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి భూక్య చందు నాయక్ హాజరై ప్రసంగించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం సామ్రాజవాదులకు లొంగిపోయి అమెరికా వ్యవసాయ ఉత్పత్తులను ప్రధానంగా మక్కజొన్నలు, పత్తి,పాలు,చేపలు జీరో టాక్స్ తోని దేశంలోకి దిగుమతి చేసుకోవడానికి అంగీకరించడం దేశ రైతాంగం ప్రయోజనాలకు కార్మిక వర్గ ప్రయోజనాలకు వ్యవసాయ కార్మిక వ్యతిరేక చట్టాలను హక్కులను విగాతం కలిగించడమే కాక వ్యవసాయాన్ని కార్పొరేట్ శక్తులకు ధరాదత్తం చేయడం కోసం కుట్ర పన్నుతున్నారని విమర్శించారు. ఈ విధానాలను విరమిచ్చుకోనట్లైతే కార్మిక రైతాంగ, వ్యవసాయ కూలీల అగ్రహానికి మోడీ ప్రభుత్వం గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. అదేవిధంగా కార్మికులు అనేక సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న 29 చట్టాలను కుదించి పారిశ్రామిక యజమానులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడులుగా తీసుకురావడం దుర్మార్గమని అన్నారు. గ్రామీణ పేదలకు ఉపాధి కల్పిస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేసి వి జి రామ్ జి పేరుతోని కేంద్ర ప్రయోజిత పథకం తీసుకురావడం గ్రామీణ పేదల పొట్ట కొట్టడమేనని ఆయన విమర్శించారు. మోడీ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దరాదత్తం చేయడం కోసం చాలా చురుకుగా ప్రయత్నాలు కొనసాగిస్తున్నదని అన్నారు. దేశంలోని ఘనులు, అడవులు, ప్రకృతి వనరులను ఇప్పటికే కార్పొరేట్ శక్తులకు పెద్ద ఎత్తున కట్టబెట్టారు. విద్యుత్తును కూడా ఆదానీ, అంబానీ లాంటి పారిశ్రామికవేత్తలకు అప్పజెప్పే కుట్రలో భాగంగానే విద్యుత్ బిల్లును తీసుకొచ్చాడని ఆయన విమర్శించారు. పేదలకు రైతాంగానికి మొత్తం రాష్ట్ర ప్రయోజనాలకే విఘాతం కలిగించే విద్యుత్ బిల్లును వ్యతిరేకించవలసిన రాష్ట్ర ప్రభుత్వము ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రం అడుగులకు మడుగులొత్తడానికి పూనుకొని విద్యుత్ ప్రైవేటీకరణ చేయడం కోసం రైతు డిస్కం బిల్లును రాష్ట్రంలో అమలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నాడని అందులో భాగమే రాష్ట్రంలో మూడవ డిస్కం తీసుకొస్తున్నాడని అన్నారు. ఈ విధంగా రైతులు పారిశ్రామిక కార్మికులు వ్యవసాయ కూలీల ప్రయోజనాలను దెబ్బ కొట్టి పెట్టుబడిదారుల ఖజానా నింపడం తన కార్యక్రమంగా మోడీ పెట్టుకున్నాడని అందులో భాగమే రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలు అని అన్నారు. ఈ ప్రజా వ్యతిరేకమైన విధానాలకు వ్యతిరేకంగా పట్టణ కార్మికులు, గ్రామీణ రైతు వ్యవసాయ కూలీలు సంఘటితంగా ఉద్యమాలు కొనసాగించాలని అందులో భాగంగా ఆగస్టు 6,7 తేదీలలో గ్రామ పంచాయతీ కార్యాలయాల ఎదుట నిరసనలు,ఆగస్టు 10న జైల్ భరో కార్యక్రమాన్ని తహసిల్దార్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున నిరసనలు మూడు సంఘాలు చేపట్టాయని ఈ కార్యక్రమాన్ని మూడు సంఘాలు నిర్వహిస్తున్నాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య, మండల కార్యదర్శి నక్క యాకయ్య , ఇల్లందుల రామస్వామి, ఐద్వా రాపర్తి రజిత నల్ల తీగల శ్రీను వేల్పుల రవి చాగ యాదగిరి రఘుపతి ఎర్ర రవి కనకయ్య కుమారస్వామి భారతమ్మ కొమురయ్య వెంకటమ్మ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రూ. 14.38 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ భుక్య మురళి నాయక్



**మహబూబాద్ జిల్లా, ప్రతినిధి,జులై.30, తరంగాలు:**మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం సీఎంఆర్ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయ నిధి) చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కేసముద్రం మండలానికి చెందిన 38 మంది లబ్ధిదారులకు రూ. 14,38,000 విలువ గల చెక్కులను మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భుక్య మురళి నాయక్ చేతుల మీదుగా అందజేశారు.?ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదల ఆరోగ్య భద్రతకు, అత్యవసర వైద్య సహాయానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం నుంచి అందాల్సిన సంక్షేమ ఫలాలను అందిస్తామని తెలిపారు.?ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, అంబటి మహేందర్ రెడ్డి,ఆర్టీఏ మెంబర్ రావుల మురళి,మాజీ ఉపసర్పంచ్ బానోత్ వెంకన్న, నాయకులు బండారు దయాకర్, బండారు వెంకన్న, కదిరే సురేందర్, గ్రామ పార్టీ అధ్యక్షులు నూకల వెంకటేశ్వర్లు, రాజులపాటి మల్లయ్య, నేరెటి కొమరయ్య, కాలే కట్టయ్య, మాలు, అన్నారం గ్రామ సర్పంచ్ బండి పృథ్వీ, సప్పిడిగుట్ట సర్పంచ్ భద్రు, ధర్మారం సర్పంచ్ ఈశ్వరమ్మ, కంకల కొమరయ్యతో పాటు ఇతర ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వినాయక విగ్రహ కర్ర పూజలో పాల్గొన్న శీలం వీరేందర్ కుమార్



**కుత్బుల్లాపూర్ జులై 30 ( తరంగాలు )**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం కాలనీ పరిధిలోని శ్రీ వినాయక యువజన సంఘం భవాని నగర్, ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా భవాని నగర్ లో శ్రీ వినాయక యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించు గణపతి నవరాత్రి ఉత్సవాల కొరకు 26 అడుగుల మట్టి గణనాథుని ప్రతిమను భవాని నగర్ లోని మండపం వద్దనే తయారు చేయుటకు కర్ర పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రతి ఏటా ఇక్కడే పంచామృతాలతో ప్రత్యేక పూజలు చేసి వాటర్ తో నిమగ్న కార్యక్రమం నిర్వహిస్తారు.కార్యక్రమంలో భవాని నగర్ శ్రీ వినాయక యువజన సంఘం అధ్యక్షులు శీలం వీరేందర్ కుమార్, ఆధ్వర్యంలో కర్ర పూజ, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రత్యేక పూజలు నిర్వహించి కాలనీ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వినాయక యువజన సంఘం భవాని నగర్ అధ్యక్షులు సీనియర్ నాయకులు శీలం వీరేందర్ కుమార్, జనరల్ సెక్రెటరీ గుమ్మడి శ్యాం రావు, ట్రెజరర్ శీలం వేణుగోపాల్, వైస్ ప్రెసిడెంట్ నరోత్తం రెడ్డి, శీలం సాయికుమార్, శీలం శ్రీకాంత్, అరవింద్, శతన్, సాయి, మారి వెంకటేష్, ప్రసాద్, వెంకటేష్, రమేష్, జావిద్ బాయ్, ప్రేమ్ రాజ్, భూమన్న, సీతారాం, సాయికుమార్, సాయి గౌడ్, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిఆర్ఎస్ నాయకులు మారయ్య, రాజలింగం, బెంజిమెన్ పాల్, మేడ్చల్ టిఆర్ఎస్ యూత్ వింగ్ సాయి, పలు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక సామర్థ్యాల సాధనకు రెమిడీయేషన్ ప్రత్యేక శ్రద్ధ: ఎంఈఓ యాదగిరి

**•ముగిసిన ఉపాధ్యాయుల ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం**

**కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,జులై.30,తరంగాలు:**కేసముద్రం మండలంలోని ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు రెండు దఫాలుగా జడ్పీహెచ్ఎస్ కే సముద్రం విలేజ్ పాఠశాలలో ఇంటిగ్రేటెడ్ టీచర్ ట్రైనింగ్ శిక్షణ కార్యక్రమం జరుగుతుంది ఈ కార్యక్రమ ముగింపు సమావేశంలో కోర్సు డైరెక్టర్ ఎంఈఓ కాలేరు యాదగిరి,మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న అంశాలను ఉపయోగించి మౌళిక భాష గణిత సామర్థ్యాలను సాధించడంలో దిగువ స్థాయిలో ఉన్న పిల్లలను ఎగువ స్థాయికి వెళ్లే విధంగా కృషి చేయాలన్నారు దీనికోసమే రెమిడీయేషన్ అనే ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు కేసముద్రం విలేజ్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు రాజశేఖర్ మాట్లాడుతూ రెమిడీయేషన్ కార్యక్రమం ప్రతిరోజు మధ్యాహ్నం 3-00 నుండి 4-00 గంటల వరకు ప్రతిరోజు ఒక గంట కేటాయించి తెలుగు ఆంగ్లము మరియు గణితం సబ్జెక్టుల పైన ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు జిల్లా రిసోర్స్ పర్సన్ బేతి సత్యనారాయణ విద్యార్థులకు సులభంగా ఇంగ్లీష్ నేర్పుటకు 30 రోజుల ప్రత్యేక కార్యక్రమం గురించి వివరించారు ఈ శిక్షణ కార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్స్ వట్నాల సత్యనారాయణ,యేదునూరి అశోక్, ఎన్నం భాస్కర్, కర్పూరపు సురేష్ వెలమల భాస్కర్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## వచ్చే సంక్రాంతి నాటికి పతంజలి పామ్ ఆయిల్ ప్రాసెసింగ్ కంపెనీ నిర్మాణాన్ని పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్

**నల్గొండ' జూలై 30' తరంగాలు :**
నల్గొండ జిల్లా రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉండనున్న పతంజలి పామ్ ఆయిల్ ప్రాసెసింగ్ కంపెనీ నిర్మాణ పనులను వచ్చే సంక్రాంతి నాటికి పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా, అనుముల మండలం, యాచారం గ్రామంలో 39 ఎకరాల విస్తీర్ణంలో నిర్మాణంలో ఉన్న పతంజలి పామ్ ఆయిల్ ప్రాసెసింగ్ కంపెనీ పనులను పరిశీలించారు. నిర్మాణ యంత్రాల ఏర్పాటు, మౌలిక సదుపాయాలు, విద్యుత్ కనెక్షన్, ప్రాసెసింగ్ విభాగాలు, పార్కింగ్, ప్రధాన ప్రవేశ ద్వారం తదితర అంశాలను పరిశీలిస్తూ అధికారులను, కంపెనీ ప్రతినిధులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగుకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నదని, రైతులు పండించే ఆయిల్ పామ్ పంటకు మార్కెట్ సమస్య లేకుండా ఈ ప్రాసెసింగ్ యూనిట్ కీలకంగా ఉపయోగపడుతుందని కలెక్టర్ అన్నారు. అందువల్ల రైతులకు ఈ పరిశ్రమ వల్ల కలిగే ప్రయోజనాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.పంట కోసిన వెంటనే సమీపంలోనే ప్రాసెసింగ్ సౌకర్యం అందుబాటులో ఉండడం వల్ల రైతులకు రవాణా వ్యయం తగ్గడమే కాకుండా, పంట నాణ్యతను కాపాడుతూ మంచి ధర లభించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయని చెప్పారు.నిర్మాణ పనులు వేగవంతం చేసి, నిర్ణయించిన గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.నిర్మాణానికి అవసరమైన మెటీరియల్ మొత్తం వచ్చిందా ప్రస్తుతం ఏయే పనులు కొనసాగుతున్నాయి ప్రాసెసింగ్ యూనిట్, పార్కింగ్ స్థలం, ప్రధాన ప్రవేశ మార్గం, ఇతర మౌలిక వసతుల పనులు ఏ దశలో ఉన్నాయనే విషయాలను కంపెనీ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. పతంజలి యాజమాన్య ప్రతినిధులు స్పందిస్తూ మిల్లుకు అవసరమైన యంత్రాలలో సుమారు 90 శాతం ఇప్పటికే సైట్‌కు చేరుకున్నాయని, సివిల్ నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. అలాగే హైటెన్షన్ హాట్ విద్యుత్ కనెక్షన్ ఏర్పాటుకు సంబంధించిన



పనులు కూడా జరుగుతున్నాయని, మిగిలిన యంత్రాల ఏర్పాటు, అంతర్గత అభివృద్ధి పనులు పూర్తి చేసి వచ్చే సంక్రాంతి నాటికి పరిశ్రమను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్‌కు వివరించారు. నిర్మాణ పనుల నాణ్యతలో ఎలాంటి రాజీ పడకుండా, రైతులకు త్వరితగతిన సేవలు అందించే విధంగా అన్ని పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రైతులకు ఆయిల్ పామ్ సాగు ప్రయోజనాలు, పంట కొనుగోలు విధానం, ప్రాసెసింగ్ యూనిట్ ద్వారా లభించే సౌకర్యాలపై వ్యవసాయ శాఖ అధికారులు విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. జిల్లా హార్టికల్చర్ అధికారి టి. శేఖర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వినోద్ కుమార్, శాస్త్రవేత్త రాములమ్మ,పతంజలి ప్రతినిధులుసంగని కుమార్,బి యాదగిరి ,బొబ్బిలి వినాయక, అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.జారీ చేసిన వారు సహాయ సంచాలకులు, సమాచార శాఖ నల్గొండ.



## శానిటేషన్ పై అవగాహన కల్పించిన అధికారులు

**జఫర్గడ్ ప్రతినిధి,జూలై 30, (తరంగాలు ):**జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మండల ప్రత్యేక



అధికారి డివిజనల్ పంచాయతీ అధికారి మండల ప్రజా పరిషత్ అధికారులచే మండల శానిటేషన్ టాస్క్ టీం ను ఏర్పాటు చేయనైనది. ప్రతి గ్రామపంచాయతీలో జరుగుచున్న శానిటేషన్ వివరములను స్వచ్ఛ జనగాం యాప్ ద్వారా నమోదు చేయాలి. అదేవిధంగా ఎస్ డబ్ల్యూ ఎం రూరల్ 2026 ప్రకారం నాలుగు డబ్బాల ద్వారా వ్యర్థపదార్థాలను గ్రామపంచాయతీ ట్రాక్టర్కు అందజేయాలి. గ్రామపంచాయతీల వారు వ్యర్థ పదార్థాలను సెగ్గేషన్ షెడ్ లో ఏర్పాటు చేసి నాలుగు గదులలో వేసి కంపోస్ట్ ఫాస్ట్ గా తయారు చేస్తారు మిగతా వాటిని అమ్మటం ద్వారా గ్రామపంచాయతీకి ఆదాయం అనరు జరుగుతుంది బుధవారం రోజున సాగరం గ్రామపంచాయతీ ను ఎస్జై సర్వే మండల ప్రత్యేక అధికారి నిర్వహించు అందరూ నాలుగు రకాల చెత్తను నాలుగు డబ్బాలలో వేసి గ్రామపంచాయతీ ట్రాక్టర్కు అందజేయాలని కల్పించడం జరిగింది . అది తడి చెత్త పొడి చెత్త చానిటరీ ఎలక్ట్రిక్ వస్తువులు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి మండల పంచాయతీ అధికారి సర్పంచ్ వాడి సభ్యులు కార్యదర్శి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## న్యూఢిల్లీలో సీనియర్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరిని కలిసిన బేతి అశోక్ బాబు

**న్యూఢిల్లీ, జూలై 30 (తరంగాలు ప్రతినిధి ):** మధ్యప్రదేశ్ క్యాడర్కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి, ప్రస్తుతం భారత ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ పరిధిలోని డిపార్ట్మెంట్ ఆఫ్ ల్యాండ్ రిసోర్సెస్లో జాయింట్ సెక్రటరీగా విధులు నిర్వర్తిస్తున్న పరికిపండ్ల నరహరి ని పద్మశాలి యువజన సంఘం వరంగల్ అధ్యక్షులు బేతి అశోక్ బాబు, 19వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ మంతెన అమరేష్ న్యూఢిల్లీలోని కర్తవ్య భవన్లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. వరంగల్ వాసులకు సుపరిచితులైన పరికిపండ్ల నరహరి పద్మశాలి సమాజానికి గర్వకారణంగా నిలిచారని వారు పేర్కొన్నారు. “హమారి లక్ష్మి లాడ్లీ యోజన” రూపకర్తగా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన నరహరి , పుట్టిన గడ్డకు సేవ చేయాలనే సంకల్పంతో స్థాపించిన ఆలయ ఫౌండేషన్ ద్వారా విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో విశేష సేవలు అందిస్తున్నారని కొనియాడారు.వికలాంగులకు ఉచితంగా కృత్రిమ కాళ్లు అందించడం, ఉచిత వైద్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు నిర్వహించడం, కోవిడ్ సమయంలో ఆక్సిజన్ కాన్సంట్రేటర్ల పంపిణీ వంటి అనేక సేవా కార్యక్రమాల ద్వారా వేలాది మందికి అండగా నిలిచిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేశారు.సమావేశంలో వరంగల్ జిల్లాలో రాబోయే రోజుల్లో చేపట్టనున్న పలు సేవా కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు. అలాగే, వరంగల్ కార్పొరేషన్ ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా యువ నాయకులు ప్రజా సేవలో ముందుండాలని, నగర అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని పరికిపండ్ల నరహరి సూచించారు.



## గోదావరి వరదలపై హై అలర్ట్ అధికారులకు కలెక్టర్ అంకిత్ ఆదేశాలు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో తరంగాలు న్యూస్ జూలై 30**



జిల్లాలో గోదావరి వరద పరిస్థితుల నేపథ్యంలో అన్ని శాఖలు పూర్తి అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాల కారణంగా శుక్రవారం ఉదయం తొలి ప్రమాద హెచ్చరిక జారీ అయ్యే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలను వేగవంతం చేయాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అవసరమైతే పునరావాస కేంద్రాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని, తాగునీరు, ఆహారం, వైద్య సేవలు తదితర మౌలిక సదుపాయాలు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. గోదావరిలో చేపల వేట, పడవల రాకపోకలు నిలిపివేయడంతో పాటు నది తీర ప్రాంతాల్లో ప్రజలు వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. గురువారం సాయంత్రం 6 గంటల నాటికి భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 28.40 అడుగులు, ప్రవాహం 3,88,452 క్యూసెక్కులుగా నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.

# పాస్టర్స్‌కు ప్రశాంతి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ హెల్త్ కార్డ్స్ పంపిణీ

• డాక్టర్:భరత్ కుమార్ కు పాస్టర్స్ ఘన సన్మానం



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో :** ఖమ్మం : ఖమ్మంలో ఉన్న ప్రశాంతి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్: భరత్ కుమార్ క్రిస్టియన్ పాస్టర్స్ కు మొదటి విడతగా 54 మంది పాస్టర్స్ కు హెల్త్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం పాస్టర్: ప్రశాంత్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ భరత్ కుమార్ మాట్లాడుతూ... నాకు పాస్టర్స్ అంటే చాలా గౌరవం అని, త్రాగుబోతులను, డ్రగ్స్ కు బానిసలైన వారిని, త్రాగుడుకు బానిసలైన వారిని, విమల్ , గుట్కాలు, అంబర్లు , తంబాకులకు, గంజాయి కి, బానిసలైన వారిని ఒక మంచి ఆత్మీయమైన మార్గంలో నడిపిస్తున్నారని, వాటి ద్వారా



విముక్తి కలిగిస్తున్నారని తనలో ఉన్న మంచి ఉద్దేశాన్ని వెల్లడి చేశారు. ఈ రోజున మీకు హెల్త్ కార్డులు పంపిణీ చేయడం నాకు చాలా సంతోషమని అన్నారు. మీరు మీ కుటుంబాలతో చల్లగా ఉండాలని, మా చేతనైన అంతవరకు మీకు సహకారులుగా ఉంటామని అన్నారు. పాస్టర్ ప్రశాంత్ నాకు పరిచయం కావడం మీ అందరికీ కూడా ఆశీర్వాదమన్నారు. ఇప్పటివరకు మా హాస్పిటల్ కి వచ్చే పేదవారికి మంచి మేలు చేసి మేము పంపుతున్నామని, భవిష్యత్తులో కూడా మా ఆలోచన ఇదేనని అన్నారు. ఇంకా కొంతమంది పాస్టర్స్ కు హెల్త్ కార్డులు ఇచ్చే విధానాన్ని ఆలోచన చేస్తామన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ భరత్ కుమార్ ని పాస్టర్స్ ఘనంగా సన్మానించారు.

# లిఖితపూర్వక అనుమతి లేకుండానే ఉపాధ్యాయుల డిప్యూటేషన్లు

• ఖాళీ అవుతున్న ప్రభుత్వ పాఠశాలలు... తీవ్ర ఇబ్బందుల్లో విద్యార్థులు

?కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,జూలై. 30,తరంగాలు:మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలో ఉపాధ్యాయుల అనధికారిక డిప్యూటేషన్ల వ్యవహారం తీవ్ర వివాదాస్పదంగా మారింది. జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) నుంచి ఎలాంటి లిఖితపూర్వక అనుమతి లేకుండానే మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) కేవలం మౌఖిక ఆదేశాలతో ముగ్గురు ఉపాధ్యాయులను డిప్యూటేషన్ పై పంపించారని స్థానిక గ్రామస్తులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు.?ఈ నిబంధనల ఉల్లంఘన వల్ల మండల పరిధిలోని ఇంటికన్నె, వెంకటగిరి ప్రాథమిక పాఠశాలల్లో బోధనా వ్యవస్థ దెబ్బతిని విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.?పాఠశాలల్లో పడిపోతున్న హాజరు శాతం గ్రామస్తుల కథనం ప్రకారం.. గతంలో ఇంటికన్నె ప్రాథమిక పాఠశాలలో ఐదుగురు ఉపాధ్యాయులు విధులు నిర్వహించేవారు. కానీ, అందులోని ఇద్దరు ఉపాధ్యాయులను, అలాగే వెంకటగిరికి చెందిన మరొక ఉపాధ్యాయుడిని ఎంఈఓ ఉప్పరపల్లి ప్రాథమిక పాఠశాలకు డిప్యూటేషన్ పై పంపించారు. దీంతో ప్రస్తుతం ఇంటికన్నెలో ముగ్గురు ఉపాధ్యాయులు మాత్రమే మిగిలారు.?గత ఏడాది కాలంగా ఈ డిప్యూటేషన్ల వ్యవహారం నడుస్తున్నప్పటికీ,ఉన్నతాధికారులకు ఎలాంటి పూర్తిస్థాయి సమాచారం ఇవ్వలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.





బోధన సక్రమంగా సాగక తమ పిల్లల చదువు పాడవుతుందన్న ఆందోళనతో తల్లిదండ్రులు ప్రైవేట్ బడుల వైపు మొగ్గు చూపుతున్నారు. ఫలితంగా ఒకప్పుడు 60 మంది విద్యార్థులతో కళకళలాడిన ఇంటికన్నె పాఠశాలలో ప్రస్తుతం విద్యార్థుల సంఖ్య ఏకంగా 19కి పడిపోవడం గమనార్హం.?మరోవైపు, సుమారు 50 మంది విద్యార్థులున్న ఉప్పరపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రస్తుతం ఆరుగురు ఉపాధ్యాయులు విధులు నిర్వర్తిస్తుండగా, ఇతర పాఠశాలల్లో మాత్రం ఉపాధ్యాయుల కొరత వెంటాడుతోంది. ఉపాధ్యాయుల కేటాయింపులో ఎంఈఓ సమతుల్యత పాటించకపోవడంపై స్థానికులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.?ఉన్నతాధికారులు స్పందించాలి: స్థానికుల డిమాండ్.ఈ అక్రమ డిప్యూటేషన్ల వ్యవహారంపై జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులు తక్షణమే విచారణ చేపట్టి వాస్తవాలను వెలికితీయాలని కేసముద్రం గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్.చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే డిప్యూటేషన్ పై వెళ్లిన ఉపాధ్యాయులను వెంటనే తమ స్వంత పాఠశాలలకు తిరిగి పంపించి ప్రభుత్వ పాఠశాలలను కాపాడాలని కోరుతున్నారు.

## అన్నపురెడ్డిపల్లిలో రూ.2.77 కోట్ల అభివృద్ధి పనులకు మంత్రి పొంగులేటి శంకుస్థాపన

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో తరంగాలు న్యూస్ జూలై 30**





రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలంలో రూ.2.77 కోట్లకు పైగా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గృహప్రవేశాల్లో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సంక్షేమం, గ్రామీణ అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొంటూ సీసీ రోడ్లు, గ్రామపంచాయతీ భవనాలు, తాగునీటి సౌకర్యాలు వంటి మౌలిక వసతులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సీతారామ ప్రాజెక్టు భూనిర్వాసితుల సమస్యలను వారం రోజుల్లో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్, ఎస్పీ రోహిత్ రాజు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## చైనా నుంచి ఇరాన్‌కు ఆయుధాలు

### చైనా తీరుపై ట్రంప్ అసహనం

వాషింగ్టన్,జూలై30 అమెరికా విమానాలు, హెలికాప్టర్లకు తలనొప్పిగా మారిన కొన్ని ఆయుధాలను చైనా నుంచి ఇరాన్ కు సరఫరా చేసేందుకు రంగం సిద్ధమైంది. వీటి రవాణాకు పాకిస్థాన్‌ను మార్గంగా ఎంచుకొన్నట్లు అంతర్జాతీయ వార్తా సంస్థ సంచలన కథనం ప్రచురించింది. దీంతో అగ్రరాజ్య అధ్యక్షుడు ట్రంప్ స్పందించారు. పాక్ పేరు ఎత్తకుండా చైనాపై అసంతృప్తి వ్యక్తం చేశారు. చైనా ఆయుధాల సరఫరా విషయం తెలుసుకొని తాను నిరాశకు గురైనట్లు పేర్కొన్నారు. తాము ఇరాన్‌కు ఆయుధాలు విక్రయించ బోమని చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ స్వయంగా తనకు హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. చైనా, రష్యాల నుంచి ఇరాన్‌కు ఆయుధాలు సరఫరా చేయవద్దని గత వారం ట్రంప్ హెచ్చరికలు కూడా జారీ చేశారు. చైనా నుంచి దాదాపు 60 మిలియన్ డాలర్లకు పైగా విలువైన 400 షోల్డర్గ్÷ర్డ్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థల కొనుగోలుకు ఒప్పందం జరిగింది. వీటితో తమ గగనతల రక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేసుకోవాలని ఇరాన్ భావిస్తోంది. అయితే.. ఈ డీల్‌కు టెహ్రాన్ పక్షాన హాంకాంగ్ చెందిన ఝూంగ్‌కింగ్ బావోషాంగ్ ఇంటర్నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ మధ్యవర్తిగా ఉంది. ఈ క్షిపణులను ఉత్తర చైనా నుంచి పాకిస్థాన్ మీదుగా ఇరాన్‌లోకి చేర్చాలని ప్రణాళిక సిద్ధం చేశారు. కాకపోతే వీటిని భూమార్గంలో తరలిస్తారా..? గగనతలంలో తీసుకెళతారా అనే అంశంపై స్పష్టత లేదు. అయితే ఈ కథనాలను చైనా కొట్టిపారేయడం గమనార్హం. ఈ క్రమంలోనే తాజాగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ అంశంపై స్పందించారు.

## ఫ్రాన్‌లో విధ్వంసం సృష్టిస్తున్న కార్చిచ్చు

- **మంటలను ఆర్పేందుకు శ్రమిస్తున్న వేలాదిమంది సిబ్బంది**

ప్యారిస్,జూలై30 ఫ్రాన్స్ నైరుతి ప్రాంతంలోని గిరోండ్ అడవుల్లో చెలరేగిన కార్చిచ్చు భారీ విధ్వంసం సృష్టిస్తోంది. ఇప్పటికే వేలాది హెక్టార్ల అడవి అగ్నికి ఆహుతి అయింది. తీవ్ర వేడి, దీర్ఘకాలిక కరువు పరిస్థితులు, బలమైన గాలులు మంటలను మరింత వేగంగా వ్యాపింపజేసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది .ఈ కార్చిచ్చు ఇప్పటివరకు పారిస్ నగర వైశాల్యానికి నాలుగు రెట్లకు సమానమైన ప్రాంతాన్ని దహనం చేసింది. లక్షలాది మంది ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. వేలాది మంది అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకురావడానికి తీవ్రంగా శ్రమిస్తున్నారు. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు 42 డిగ్రీల సెల్సియస్ వరకు చేరే అవకాశం ఉందని వాతావరణ అధికారులు అంచనా వేస్తున్నారు. పొడి గాలుల కారణంగా ఇప్పటికే అదుపులోకి వచ్చిన ప్రాంతాల్లో కూడా మంటలు మళ్లీ చెలరేగవచ్చని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అందుకే కొన్ని ప్రాంతాల్లో ప్రజలు తిరిగి ఇళ్లకు వెళ్లకుండా ఆంక్షలు కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం భారీ మంటలు ఫ్రాన్స్‌లోని అణు కేంద్రాలు, రఫేల్ యుద్ధ విమానాల తయారీ యూనిట్ల వైపు వేగంగా దూసుకొస్తున్నాయి. ఫ్రాన్స్ అణ్వాయుధ వ్యవస్థకు సంబంధించిన ప్రదేశాలతో పాటు, అత్యంత కీలక రక్షణ, ఏరోస్పేస్ సౌకర్యాలున్న ప్రాంతానికి కేవలం 12 కిలోమీటర్ల దూరంలో మంటలు ఉన్నాయి. మంటల వల్ల ఈ కీలక కేంద్రాలకు నష్టం జరగకుండా ఉండేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. మంటలు వ్యాపించకుండా ఉండేందుకు ఈ కేంద్రాలకు సమీపంలో ఉన్న చెట్లను బుల్డోజర్లతో తొలగిస్తున్నారు.

## విధి నిర్వహణలో భయానికి తావు లేదు

- **నిజాయితీగా విధ్యుక్త ధర్మం నిర్వహించండి**
- **సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ డైరెక్టర్ జనరల్ జ్ఞానేంద్ర**

న్యూఢిల్లీ,జూలై30: సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ డైరెక్టర్ జనరల్ జ్ఞానేంద్ర ప్రతాప్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. విధుల్లో దైర్యసాహసాలు ప్రదర్శించిన సిబ్బందికి సన్మానం చేసిన కార్యక్రమంలో ఆయన ఉత్తేజపూరిత ప్రసంగం చేశారు. ఎలాంటి భయం లేకుండా పనిచేయాలని బలగాలకు పిలుపునిచ్చారు. సీఆర్‌పీఎఫ్ డైరెక్టర్‌గా ఇక్కడ నేను మీకో హామీ ఇస్తున్నాను. విధులు నిజాయతీగా నిర్వర్తించడంలో మీరు తీసుకునే నిర్ణయాలు, చర్యలకు నేను బాధ్యత వహిస్తాను. ప్రజాప్రయోజనం కోసం తీసుకునే చర్యలకు జవాబుదారీగా వ్యవహరించాల్సి వస్తే.. దానిని నేను పూర్తిగా స్వీకరిస్తానని జ్ఞానేంద్ర తన సిబ్బందిని ఉద్దేశించి పేర్కొన్నారు. ఈ నెల 20న 'చలో పార్లమెంటు' నిరసనల సమయంలో భద్రతా విధులు నిర్వర్తించిన సీఆర్పీఎఫ్–ఆర్ఏఎఫ్ బలగాలు, పోలీసులు.. విద్యార్థులపై పె÷–లలెట్ గన్‌లతో కాల్పులు జరిపినట్లు ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. దీనిపై విమర్శలు వ్యక్తమవుతోన్న వేళ..

జ్ఞానేంద్ర ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ ఆరోపణలపై సీఆర్‌పీఎఫ్ డైరెక్టర్ అంతకుముందు కూడా స్పందించారు. ఏదైనా భారీ ఆపరేషన్ తర్వాత తాము వృత్తిపరమైన మూల్యాంకనం చేపడతామని చెప్పారు. నిరసనకారులపై ఆర్ఏఎఫ్ సిబ్బంది తీసుకున్న చర్యల విషయంలోనూ ఆ పరిశీలన చేస్తామని తెలిపారు. అది తమ నిబంధనల్లో భాగమేనని చెప్పారు. సీఆర్‌పీఎఫ్ బలగాలు దేశవ్యాప్తంగా విధులు నిర్వర్తిస్తున్నారు. రాష్ట్ర పోలీసులతో సహకరిస్తూ.. వైవిధ్య పరిస్థితులకు తగ్గట్టుగా వేగంగా స్పందించగల సామర్థ్యం వారి సొంతం. ఇక, ఏదైనా ప్రాంతంలో ఘర్షణలు, రద్దీ, అశాంతియుత పరిస్థితులను నెలకొన్నప్పుడు వాటిని నియంత్రించేం దుకు సీఆర్‌పీఎఫ్‌లోని రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ను రంగంలోకి దింపుతారు.

## శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం

కర్నూలు,జూలై30: కృష్ణా నది ఎగువ పరివాహ ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. జూరాల నుంచి 79,403 క్యూసెక్కుల వరద నీరు శ్రీశైలం ప్రాజెక్టుకు చేరుతోంది. శ్రీశైలం నీటిమట్టం గురువారం ఉదయం 6 గంటలకు 824.80 అడుగులు.. నీటి నిల్వ 44.6090 టీఎంసీలుగా నమోదయింది. శ్రీశైలం కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించలేదు. వరద ఉధృతితో జూరాల జలాశయం కళకళలాడుతోంది. కర్ణాటకలోని ఆలమట్టి, నారాయణపూర్ ప్రాజెక్టుల నుంచి మూడు రోజులుగా దిగువకు కృష్ణా జలాలు విడుదల చేస్తుండటంతో జూరాలలో క్రమేపీ మట్టం పెరుగుతోంది. జూరాల ఇన్‌ఎ÷–లో గురువారం ఉదయం 80వేల క్యూసెక్కులుగా నమోదైంది. జలవిద్యుత్ ఉత్పత్తితో 47వేల క్యూసెక్కులు దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం జూరాల ప్రాజెక్టు పూర్తి నిల్వ సామర్థ్యం 9.66 టీఎంసీలు కాగా.. 10 గేట్లు ఎత్తి శ్రీశైలానికి నీరు విడుదల చేశారు.

## నారాయణపురం ఆనకట్టకు భారీగా వరదనీరు

శ్రీకాకుళం,జూలై30:శ్రీకాకుళం జిల్లా బూర్జ మండలం లాభాం పంచాయతీ వద్ద నారాయణపురం అనకట్టకు భారీగా వరదనీరు వచ్చి చేరుతోంది. నాగావళి నదిపై నిర్మించిన నారాయణపురం అనకట్ట జిల్లాలోని ప్రధాన నీటివనరుల్లో ఒకటి కావడంతో దీనిపై రైతులు ఆధారపడి వ్యవసాయం చేస్తుంటారు. ఒడిశాలో వర్షాలు కారణంగా అనకట్ట వద్దకు భారీగా వరదనీరు చేరుతోంది. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు లేక ఇబ్బంది పడుతున్న తరుణంలో అనకట్టకు సుమారు 1000 క్యూసెక్కుల నీరు చేరడం రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లోని ఏడు మండలాల్లో 37,053 ఎకరాలకు కుడి, ఎడమ ప్రధాన కాలువల ద్వారా నీరు అందుతుందని జలవనరుల శాఖ ఏఈ రామశివాజీ తెలిపారు.

# సమన్వయంతో గ్రామాభివృద్ధికి కృషి చేయాలి



హసన్పర్తి మండల సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**హసన్పర్తి, జూలై 30 (తరంగాలు ):** గ్రామాల సమగ్ర అభివృద్ధికి అధికారులు, సర్పంచులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు సూచించారు. హసన్పర్తి ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం నిర్వహించిన మండల స్థాయి సమీక్ష సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా అధికారులు ఎమ్మెల్యేకు పూలమొక్క అందించి స్వాగతం పలికారు.ఎల్‌నీనో ప్రభావం దృష్ట్యా రైతులకు ఆరుతడి పంటల సాగుపై అవగాహన కల్పించాలని, గ్రామాల్లో మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపట్టి మత్తు రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించే విధానంపై గ్రామ ప్రజల్లో మరింత చైతన్యం తీసుకురావాలని, అధికారులు, సర్పంచులు కలిసి ఉదయం వాకింగ్ కార్యక్రమాల ద్వారా ప్రత్యక్ష అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.



పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఉద్యమంలా నిర్వహించాలని, వైద్యం, విద్య, వ్యవసాయ రంగాల్లో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని సూచించారు. సమావేశంలో మొత్తం 16 అంశాలపై సర్పంచులు, అధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు.

**పదవీ విరమణ పొందుతున్న ఎంపీవోకు ఘన సన్మానం**

శుక్రవారం పదవీ విరమణ పొందనున్న ఎంపీవో కరుణాకర్ రెడ్డిని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అధికారులు, సర్పంచులతో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ప్రజా ప్రభుత్వంలో ఆయన అందించిన సేవలను కొనియాడుతూ భవిష్యత్ జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు.



ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శేషాద్రి, డీఆర్డీఓ పీడీ శ్రీనివాస్, స్పెషల్ ఆఫీసర్ మోహన్, మండల అధ్యక్షుడు అశోక్, ఆత్మకూరు మార్కెట్ వైస్ చైర్మన్ తిరుపతి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రాకేష్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, ఎంపీడీఓ, ఎమ్మార్వో, ఎంపీవో, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల దాడుల నివారణ కమిటీ పునరుద్ధరణకి సహకరిస్తా - ఎస్పీ శబరిష్

**- టీఎస్ జేయు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేత**

మహబూబాబాద్, జులై 30, తరంగాలు : జర్నలిస్టుల దాడుల నివారణ సంబంధించిన కమిటీని త్వరలో పునరుద్ధరణకు సహకరిస్తానని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శబరీష్ అన్నారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగొని ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ యూనియన్ జిల్లా నాయకులు కలసి జర్నలిస్టుల దాడుల నివారణ కమిటీ పునరుద్ధరించాలని వినతి పత్రాన్ని జిల్లా ఎస్పీ డా.శబరీష్ ఐపీఎస్ కి అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శబరిష్ మాట్లాడుతూ జర్నలిస్టుల దాడుల నివారణ కమిటీ నీ పునరుద్ధరించడానికి కావలసిన విధి విధానాలను సమీక్షించి కమిటీ ఏర్పాటుకు సహకరిస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీఎస్ జేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చిర్రగొని ఉదయ్ ధీర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతుగంటి సతీష్ చారి, తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధిపై చర్చకు బదులు వాకౌట్ ఎందుకు

- బీఆర్ఎస్, బీజేపీ సర్పంచుల తీరుపై ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య విమర్శలు
- రాజకీయాల కంటే గ్రామాల అభివృద్ధికే ప్రాధాన్యం ఇవ్వాలని సూచన
- ఇల్లంద ఘటనలో నిబంధనలు పాటించాల్సిందేనని వ్యాఖ్య
- ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు అభివృద్ధిని ఓర్వలేకే ప్రతిపక్షాల రాద్ధాంతమని ఆరోపణ




**వర్ధన్నపేట ప్రతినిధి , జూలై 30, తరంగాలు :** వర్ధన్నపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి శ్రీపతి అధ్యక్షతన, ఎంపీడీఓ జి. వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో రాజకీయ వాతావరణం నెలకొంది. సమావేశానికి ప్రత్యేక ఆహ్వానితుడిగా హాజరైన వర్ధన్నపేట ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, బీఆర్ఎస్, బీజేపీ సర్పంచులు సమావేశం నుంచి వాకౌట్ చేయడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు.మొదటి సర్వసభ్య సమావేశంలో వివిధ శాఖల అధికారులు అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాలపై వివరాలు తెలియజేయాల్సి ఉండగా, వాటిని వినకుండానే వాకౌట్ చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. గ్రామాల సమస్యల పరిష్కారం కోసం అధికారులతో చర్చించి సమాధానాలు పొందాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని పేర్కొన్నారు.ఇల్లంద గ్రామంలో ఇండ్ల అరుగుల తొలగింపు విషయంలో గ్రామసభ లేదా వార్డు సభ్యుల తీర్మానం, బాధితులకు నోటీసులు వంటి చట్టపరమైన ప్రక్రియలు తప్పనిసరిగా పాటించాల్సి ఉండేదని అన్నారు. ఏకపక్ష నిర్ణయాలతో ప్రజలకు అన్యాయం జరగకూడదని సూచించారు.మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ గతంలో గ్రామాన్ని సందర్శించారని చెప్పడం తప్ప, వారు గ్రామానికి చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పలేకపోయారని విమర్శించారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు చేపడుతున్న అభివృద్ధి పనులను ఓర్వలేకే ప్రతిపక్షాలు రాజకీయ విమర్శలు చేస్తున్నాయని ఆరోపించారు.సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ కొడగని రాజేష్ కన్నా, ఎంపీవో జుమ్మిలాల్,వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు పాల్గొన్నారు.

# దళితుల సేవే ధ్యేయం బాధ్యతను సమర్ధంగా నిర్వర్తిస్తా

- వరంగల్ జిల్లా ఎస్సీ విభాగం ఉపాధ్యక్షుడిగా సూరారపు నిరంజన్‌కు నియామకం
- ఉత్తర్వులు అందజేసిన ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు
- పార్టీ బలోపేతంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నిరంజన్ హామీ



**వర్ధన్నపేట, జూలై 30, తరంగాలు ప్రతినిధి :** కాంగ్రెస్ పార్టీ బలోపేతంతో పాటు దళితుల సంక్షేమం, ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని వరంగల్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ విభాగం నూతన ఉపాధ్యక్షుడు సూరారపు నిరంజన్ అన్నారు. వరంగల్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షుడిగా నియమితులైన నిరంజన్‌కు వర్ధన్నపేట శాసనసభ్యులు కే.ఆర్. నాగరాజు చేతుల మీదుగా నియామక ఉత్తర్వులు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు నిరంజన్‌కు అభినందనలు తెలియజేస్తూ, పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రజల్లో ఉంటూ దళితుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. నియామక ఉత్తర్వులు అందుకున్న అనంతరం సూరారపు నిరంజన్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి ఇంతటి బాధ్యతను అప్పగించిన పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ పదవికి పూర్తి న్యాయం చేస్తానని, అహర్నిశలు దళితుల అభ్యున్నతి కోసం, నియోజకవర్గ ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి సంస్థాగత బలోపేతానికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని స్పష్టం చేశారు.తన నియామకానికి సహకరించిన వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండీ అయూబ్, ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పొశాల వెంకన్న గౌడ్లకు నిరంజన్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, మండల అధ్యక్షుడు పొశాల వెంకన్న గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎస్సీ విభాగం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని సూరారపు నిరంజన్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# చెన్నారం లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేస్తాం

- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**వర్ధన్నపేట ప్రతినిధి, జులై 31,తరంగాలు :** చెన్నారం గ్రామానికి చెందిన ఇళ్ల స్థలాల లబ్ధిదారులకు త్వరగతిన పట్టాల పంపిణీ ప్రక్రియను పూర్తి చేస్తామని వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు, కేఆర్ నాగరాజు హామీ ఇచ్చారు. గురువారం చెన్నారం గ్రామానికి చెందిన సుమారు 60 మంది ఇళ్ల స్థలాల లబ్ధిదారులు ఎమ్మెల్యే ను వారి క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు .ఈ సందర్భంగా లబ్ధిదారులు తమకు కేటాయించిన ఇళ్ల స్థలాలకు సంబంధించిన పట్టాలను పంపిణీ చేసి, న్యాయం చేయాలని ఎమ్మెల్యే కు వినతి పత్రాన్ని సమర్పించారు. లబ్ధిదారుల సమస్యను సానుకూలంగా విన్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్ల స్థలాల పట్టాలు అందేలా చూస్తామని, ఈ విషయమై వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి పంపిణీ కార్యక్రమాన్ని త్వరలోనే చేపడతామని భరోసా ఇచ్చారు. తమ సమస్యపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కు చెన్నారం గ్రామ లబ్ధిదారులు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బర్ల నగేష్, తూళ్ల హరీష్,కలకోటి వెంకటేష్,బర్ల రాజు,వేల్పుల ప్రవీణ్ నాంపల్లి రాకేష్, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మూడు నెలల పెండింగ్ జీతాలు విడుదల చేయాలి

- వర్ధన్నపేట ఎంపీడీవో కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలతో వి.బి.జి. రాంజీ ఉద్యోగుల నిరసన

**వర్ధన్నపేట ప్రతినిధి, జులై 30,తరంగాలు :** మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న జీతాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ వి.బి.జి. రాంజీ ఉద్యోగులు శుక్రవారం వర్ధన్నపేట ఎంపీడీవో కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి నెల మొదటి తేదీన ఉద్యోగులకు జీతాలు చెల్లించాలని ఆదేశించినప్పటికీ, తమకు మాత్రం మూడు నెలలుగా వేతనాలు అందడం లేదని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. జీతాలు లేక కుటుంబ పోషణ, పిల్లల చదువులు, ఇంటి అద్దెలు, రుణాల చెల్లింపులు వంటి అవసరాలు తీర్చుకోవడం తీవ్ర ఇబ్బందిగా మారిందన్నారు.ప్రభుత్వం, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న మూడు నెలల జీతాలను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. సమస్యను తక్షణమే పరిష్కరించకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



# రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం





- రిజర్వాయ ద్వారా నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**పర్వతగిరి, జులై 30,తరంగాలు :** రైతులకు అన్ని విధాలుగా అందుకుంటూ అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు.గురువారం పర్వతగిరి మండల కేంద్రంలోని రిజర్వాయర్ వద్ద పూజలు నిర్వహించి రిజర్వాయర్ నుంచి కాలువలకు నీటిని విడుదల చేశారు.కాలువకు నీరు వస్తే రైతులకు వ్యవసాయానికి దోహదపడుతుందన్నారు.పర్వతగిరి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందుతుందని అన్నారు. ఎల్ నీవో ప్రభావం ఉన్నప్పటికీ రైతుల బాధలు అర్థం చేసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి నీటిని విడుదల చేస్తున్నామన్నారు.స్థానికంగా కొంత మంది ప్రతిపక్ష నాయకులు రైతులకు తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు.రైతులకు సహాయం చేయలేని దద్దమ్మలు నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సరైన రీతిలో బుద్ధి చెప్తామన్నారు.రైతులకు అండగా నిలిచేది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్ని పేర్కొన్నారు. అనంతరం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డు నాయకులతో,అధికారులతో కలిసి సందర్శించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సావిత్రి,సర్పంచ్ శంకర్,మాజీ జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ రావు,గ్రామ శాఖ అధ్యక్షులు రాంచందర్,సర్పంచుల ఫోరం అధ్యక్షులు వెంకటేశ్వర్ రావు,ఎనుమాముల మార్కెట్ డైరెక్టర్ రైతు రాజు,సీనియర్ నాయకులు సంపత్,ఇరిగేషన్ అధికారులు ,సర్పంచులు ,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరించిన సర్పంచులు






- వివక్షతో నిధులు నిలిపివేస్తున్నారని ఆరోపణలు..
- అధికారుల తీరుపై ఆగ్రహం


**వర్ధన్నపేట ప్రతినిధి, జులై 30,తరంగాలు :** గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయించడంలో వివక్ష చూపిస్తున్నారని ఆరోపిస్తూ వర్ధన్నపేట మండలంలోని ఎనిమిది గ్రామాల సర్పంచులు గురువారం నిర్వహించిన మండల స్థాయి సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరించారు. బీఆర్ఎస్, బీజేపీ, స్వతంత్ర అభ్యర్థులుగా గెలిచిన సర్పంచుల గ్రామాలను లక్ష్యంగా చేసుకుని వర్తన్నపేట ఎమ్మెల్యే, అధికారులు నిధులు మంజూరు చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధే దేశ అభివృద్ధికి పునాది అనే విషయాన్ని అధికారులు గుర్తించాలని అన్నారు. అన్ని గ్రామాలపై సమానంగా పాలన సాగించాల్సిన అధికారులు కొన్ని గ్రామాలకే ప్రాధాన్యం ఇవ్వడం సరికాదని మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో ప్రకటించిన 99 రోజుల కార్యాచరణలో భాగంగా గ్రామాల్లో సర్పంచుల అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించి కార్యక్రమాలను విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించిన సర్పంచుల పట్ల ప్రస్తుతం వివక్ష చూపడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకమైన ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుల్లో కూడా కొన్ని గ్రామాలకే ప్రాధాన్యం ఇస్తున్నారని ఆరోపించారు. ఇందిరమ్మ కమిటీల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ప్రైవేటు వ్యక్తులు గ్రామాల్లో పంపిణీ చేయడం ఏమిటని ప్రశ్నించారు.ప్రతి గ్రామానికి సమానంగా నిధులు కేటాయించి అభివృద్ధికి సహకరించాలని, వివక్షకు తావులేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సర్పంచులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఇల్లంద గ్రామ సర్పంచ్ బేతి సాంబయ్య, ఉప్పరపల్లి సర్పంచ్ సీనపెల్లి రాజు, రాంధాన్ తండా సర్పంచ్ వెంకన్న, రామవరం సర్పంచ్ వీణ, కట్రాల సర్పంచ్ రమ్య, నల్లబెల్లి సర్పంచ్ జక్కి అనిత తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ క్రికెట్‌కు అజింక్య రహానే గుడ్‌బై..



భారత స్టార్ బ్యాటర్, మాజీ వైస్ కెప్టెన్ అజింక్య రహానే అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. సుమారు 17 ఏళ్ల సుదీర్ఘ కెరీర్‌కు ముగింపు పలుకుతూ సోషల్ మీడియా వేదికగా అభిమానులతో ఒక భావోద్వేగ సందేశాన్ని పంచుకున్నాడు. టీమిండియా మాజీ వైస్ కెప్టెన్, క్లాసిక్ బ్యాటర్ అజింక్య రహానే అంతర్జాతీయ క్రికెట్‌కు అధికారికంగా వీడ్కోలు పలికాడు. తన 17 ఏళ్ల సుదీర్ఘ క్రికెట్ ప్రయాణానికి ముగింపు పలుకుతూ గురువారం సోషల్ మీడియాలో ఒక ఎమోషనల్ వీడియో ద్వారా రిటైర్మెంట్ నిర్ణయాన్ని వెల్లడించాడు. జీవితంలో సరైన సమయం వచ్చినప్పుడు దాన్ని గౌరవించి ముందుకు సాగక తప్పదని ఈ సందర్భంగా అతడు ఉద్వేగభరితంగా పేర్కొన్నాడు. తనకు అండగా నిలిచిన బీసీసీఐకి, తన తోటి ఆటగాళ్లకు, కోచ్‌లకు, కోట్లాది మంది అభిమానులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపాడు. 2011లో ఇంగ్లండ్‌పై టీ20 మ్యాచ్‌తో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన రహానే, ఆ తర్వాత కొన్ని రోజులకే రాహుల్ ద్రావిడ్ ఫేర్‌వెల్ సిరీస్‌లో వన్డేల్లోకి ఎంట్రీ ఇచ్చాడు. ఇక 2013లో ఢిల్లీ వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌తో టెస్ట్ క్రికెట్‌లోకి అడుగుపెట్టాడు. విరాట్ కోహ్లీ, పుజారాలతో కలిసి మిడిలార్డర్‌లో భారత జట్టుకు బలమైన వెన్నెముకగా నిలిచాడు. కఠినమైన విదేశీ పిచ్‌లపై అతడు ఆడిన అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఎప్పటికీ గుర్తుండిపోతాయి. ఆస్ట్రేలియా గడ్డపై 2020-21 బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భారత జట్టును ముందుండి నడిపించిన తీరు అతడి కెరీర్‌లోనే ఒక సువర్ణాధ్యాయం. కోహ్లీ గైర్హాజరీలో జట్టు బాధ్యతలు చేపట్టి, యువ ఆటగాళ్లతో అద్భుతాలు సృష్టించాడు. మెల్‌బోర్న్‌లో అద్భుతమైన సెంచరీ సాధించి జట్టుకు చారిత్రాత్మక సిరీస్ విజయాన్ని అందించాడు. ఆ సిరీస్ అతడి నాయకత్వ లక్షణాలను ప్రపంచానికి చాటిచెప్పింది. భారత్ తరపున 85 టెస్టులు ఆడిన రహానే 5077 పరుగులు సాధించాడు. అలాగే 90 వన్డేల్లో 2962 పరుగులు, 20 టీ20 మ్యాచుల్లో 375 పరుగులు తన ఖాతాలో వేసుకున్నాడు. జులై 2023లో వెస్టిండీస్‌తో జరిగిన టెస్ట్ మ్యాచే అతడి కెరీర్‌లో ఆఖరి అంతర్జాతీయ మ్యాచ్. అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించినప్పటికీ, ఐపీఎల్ లాంటి ఫ్రాంచైజీ లీగ్స్‌తో పాటు దేశవాళీ క్రికెట్‌లో తాను కొనసాగుతానని రహానే స్పష్టం చేశాడు. ఈ ఏడాది ఐపీఎల్ 2026లో కూడా అతడు ఆడాడు. పదేళ్లకు పైగా తన అద్భుత ఆటతో కోట్లాది మంది మనసులు గెలుచుకున్న ఈ సైలెంట్ వారియర్ రిటైర్మెంట్ వార్త అభిమానులను తీవ్రంగా నిరాశపరిచింది.

## ఇంగ్లండ్ టెస్ట్ టీమ్ హెడ్ కోచ్ గా స్టీఫెన్ ఫ్లెమింగ్




చెన్నై సూపర్ కింగ్స్(సీఎస్‌కే) హెడ్ కోచ్ పదవి బాధ్యతల నుంచి తప్పుకున్న స్టీఫెన్ ఫ్లెమింగ్‌కు జాక్‌పాట్ తగిలింది. తంతే బూరెల బుట్టలో పడ్డట్టు.. ఏకంగా ఇంగ్లండ్ టెస్ట్ టీమ్ హెడ్ కోచ్ పదవి వరించింది. 18 ఏళ్ల తర్వాత ఫ్లెమింగ్‌పై సీఎస్‌కే వేటు వేగయా.. ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు.. హెడ్ కోచ్‌గా స్వాగతం పలికింది. ఇంగ్లండ్ టెస్ట్ టీమ్ సారథిగా తిరిగి జోరూట్‌ను ఎంపిక చేసింది.బెన్ స్టోక్స్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికడంతో అనుభవం కలిగిన జోరూట్‌కే ఇంగ్లండ్ వేల్స్ క్రికెట్ బోర్డు(ఈసీబీ) మళ్లీ సారథ్య బాధ్యతలు కట్టబెట్టింది. బ్రెండన్ మెక్‌కల్లమ్ స్థానంలో స్టీఫెన్ ఫ్లేమింగ్‌ను టెస్ట్ టీమ్ కోచ్‌గా నియమించింది. ఈ మేరకు ఈసీబీ గురువారం ఒక ప్రకటనను విడుదల చేసింది. స్టీఫెన్ ఫ్లెమింగ్ నియామకాన్ని ఈసీబీ బోర్డు ప్యానెల్ ఏకగ్రీవంగా ఆమోదించిందని పేర్కొంది. క్రికెట్ ప్రపంచంలోనే అత్యంత గౌరవనీయమైన కోచ్‌ల్లో ఒకరైన ఫ్లెమింగ్ రాకతో టెస్ట్ క్రికెట్‌లో ఇంగ్లండ్‌కు ఒక కొత్త శకం మొదలవుతుందని ఆశాభావం వ్యక్తం చేసింది. ఇంగ్లండ్ టెస్ట్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టడం చాలా సంతోషంగా ఉందని ఫ్లెమింగ్ తెలిపాడు. 'టెస్ట్ కోచ్‌గా ఇంగ్లండ్ జట్టులో చేరబోతున్నందుకు చాలా సంతోషంగా ఉంది. ప్రపంచ క్రికెట్‌లోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన కోచింగ్ పదవుల్లో ఇది ఒకటి. అలాంటి పదవి బాధ్యతలను చేపట్టడాన్ని గౌరవంగా భావిస్తున్నా. ఆటగాళ్లతో పని చేయడానికి, బ్రెండన్ మెక్‌కల్లమ్, బెన్ స్టోక్స్ సాధించిన ప్రగతిని కొనసాగించేందుకు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నా. స్వల్ప కాలిక, దీర్ఘ కాలిక ప్రణాళికలతో జట్టుకు విజయాలను అందించే ప్రయత్నం చేస్తాం. జట్టులోని యువ ప్రతిభావంతులకు సాయం చేయడమే మా ప్రధాన లక్ష్యం.'అని ఫ్లేమింగ్ చెప్పుకొచ్చాడు. న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ అయిన స్టీఫెన్ ఫ్లెమింగ్.. చెన్నై సూపర్ కింగ్స్ హెడ్ కోచ్‌గా 18 ఏళ్ల సేవలందించాడు. ఈ 18 సంవత్సరాల్లో 10 సార్లు జట్టును ఫైనల్‌కు చేర్చడంతో పాటు ఐదు టైటిళ్లు అందించాడు.

# ఫైనల్‌లోకి దూసుకెళ్లిన నీరజ్ చోప్రా




స్కాట్లాండ్‌లోని గ్లాస్గోలో జరుగుతున్న 2026 కామన్వెల్త్ గేమ్స్‌లో భారత స్టార్ అథ్లెట్ నీరజ్ చోప్రా జావెలిన్ త్రో ఫైనల్‌కు అర్హత సాధించాడు. స్కాట్లాండ్‌లోని గ్లాస్గో వేదికగా జరుగుతున్న 2026 కామన్వెల్త్ గేమ్స్ ఎనిమిదో రోజు పోటీలు ఆసక్తికరంగా కొనసాగుతున్నాయి. భారత అథ్లెటిక్స్ జట్టుకు శుభవార్తగా, రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత నీరజ్ చోప్రా పురుషుల జావెలిన్ త్రో ఫైనల్‌కు అర్హత సాధించాడు. అతనితో పాటు భారత అథ్లెట్లు యశ్‌వీర్ సింగ్, రోహిత్ యాదవ్ కూడా ఫైనల్‌లోకి ప్రవేశించారు. దీంతో జావెలిన్ త్రో విభాగంలో భారత్‌కు పతక అవకాశాలు మరింత బలపడ్డాయి. ఈ విభాగానికి సంబంధించిన పతకాల పోటీలు జూలై 31న జరగనున్నాయి. ప్రస్తుతం కామన్వెల్త్ గేమ్స్‌లో అథ్లెటిక్స్, వెయిట్‌లిఫ్టింగ్, బాల్స్ పోటీలు కొనసాగుతుండగా, ట్రాక్ సైక్లింగ్‌లో కూడా భారత్ తన ప్రచారాన్ని ప్రారంభించనుంది. భారత క్రీడాభిమానుల దృష్టి ఇప్పుడు జావెలిన్ త్రో ఫైనల్‌పై కేంద్రీకృతమైంది. స్వర్ణ పతకానికి ప్రధాన పోటీదారుడిగా భావిస్తున్న నీరజ్ చోప్రా క్వాలిఫికేషన్ రౌండ్‌లో అంచనాలకు తగ్గ ప్రదర్శన చేయకపోయినా, ఫైనల్‌లోకి సులభంగా అర్హత సాధించాడు. జావెలిన్ త్రోలో నేరుగా ఫైనల్‌కు చేరాలంటే 85 మీటర్ల క్వాలిఫికేషన్ మార్క్‌ను అధిగమించాల్సి ఉంటుంది. అయితే తొలి ప్రయత్నంలో నీరజ్ 76.28 మీటర్లు మాత్రమే విసరగలిగాడు. దీంతో నేరుగా అర్హత సాధించే మార్క్‌ను అందుకోలేకపోయాడు. అయితే రెండో ప్రయత్నంలో తన ప్రదర్శనను మెరుగుపరుచుకున్న నీరజ్ 79.61 మీటర్లు జావెలిన్ విసిరి మొత్తం ఫలితాల్లో ఐదో స్థానంలో నిలిచాడు. దీంతో ఫైనల్‌కు అర్హత సాధించాడు. భారత జట్టుకు చెందిన మరో ఇద్దరు జావెలిన్ త్రోయర్లు కూడా మంచి ప్రదర్శన కనబరిచారు. రోహిత్ యాదవ్ 78.37 మీటర్లు, యశ్‌వీర్ సింగ్ 74.45 మీటర్లు నమోదు చేసి ఇద్దరూ ఫైనల్‌లో చోటు దక్కించుకున్నారు. క్వాలిఫికేషన్ రౌండ్‌లో పాకిస్థాన్ ఒలింపిక్ ఛాంపియన్ అర్షద్ నదీమ్ తొలి ప్రయత్నంలోనే విఫలమవడం ఆసక్తికరంగా మారింది. అనంతరం మూడు ప్రయత్నాలు పూర్తి చేసిన అతను గరిష్టంగా 78.63 మీటర్లు మాత్రమే నమోదు చేశాడు. ఫైనల్‌లో నీరజ్ చోప్రాకు అర్షద్ నదీమ్‌తో పాటు శ్రీలంకకు చెందిన యువ ప్రపంచ ఛాంపియన్ రుమేష్ పతిరాగేల నుంచి గట్టి సవాల్ ఎదురుకానుంది. ఈ ముగ్గురు మధ్య స్వర్ణ పతక పోరు ఉత్కంఠభరితంగా ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరోవైపు మహిళల 4000 మీటర్ల క్వాలిఫికేషన్ రేసులో భారత్‌కు నిరాశ ఎదురైంది. భారత అథ్లెట్ లీషా దాస్ 6:58.000 నిమిషాల్లో రేసును పూర్తి చేసినప్పటికీ ఫైనల్‌కు అర్హత సాధించలేకపోయింది. ఇంగ్లాండ్‌కు చెందిన మోర్గాన్ న్యూబెర్రీ కంటే ఆమె 1 నిమిషం 51 సెకన్లు వెనుకబడటంతో ఐదో స్థానానికి పరిమితమైంది. ఆస్ట్రేలియాకు చెందిన ఎరిన్ నార్మోయిల్ (5:24.264), ఇంగ్లాండ్‌కు చెందిన కదీనా కాక్స్ (6:37.119) ప్రదర్శనల నేపథ్యంలో లీషా ఫైనల్ బెర్తును కోల్పోయింది. ఇదిలా ఉండగా, కామన్వెల్త్ గేమ్స్‌లో భారత క్రీడాకారులకు బుధవారం చారిత్రాత్మక రోజుగా నిలిచింది. భారత బాక్సర్లు ఏకంగా 10 పతకాలను ఖాయం చేయగా, లాంగ్ జంప్ స్టార్ మురళీ శ్రీశంకర్ కామన్వెల్త్ గేమ్స్ చరిత్రలో వరుసగా రెండు పతకాలు గెలిచిన తొలి భారత లాంగ్ జంపర్‌గా రికార్డు సృష్టించాడు.

# భారత హాకీ కిట్ కలర్ మార్పుపై రచ్చ!

భారత హాకీ జట్ల జెర్సీ రంగును బ్లూ నుంచి కాషాయ రంగుకు (ఆరెంజ్) మార్చడంపై మాజీ కెప్టెన్ వీరేన్ రస్కిన్హా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అయితే ఇందులో ఎలాంటి రాజకీయ కోణం లేదని హాకీ ఇండియా స్పష్టం చేసింది. వచ్చే నెలలో బెల్జియం, నెదర్లాండ్స్ వేదికగా జరగనున్న ఎఫ్ఐహెచ్ హాకీ వరల్డ్ కప్ 2026 కోసం భారత పురుషుల, మహిళల జట్లు సిద్ధమవుతున్నాయి. ఈ మెగా టోర్నీ కోసం హాకీ ఇండియా (హెచ్ఐ) జాతీయ జట్ల జెర్సీ రంగును అనూహ్యంగా మార్చేసింది. దశాబ్దాలుగా భారత జట్టుకు ఐడెంటిటీగా ఉన్న సంప్రదాయ బ్లూ జెర్సీ స్థానంలో కొత్తగా కాషాయం (ఆరెంజ్) రంగు కిట్‌ను పరిచయం చేసింది. ఈ నిర్ణయంపై భారత హాకీ జట్టు మాజీ కెప్టెన్ వీరేన్ రస్కిన్హా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. జెర్సీ రంగు మార్చడం వెనుక ఉన్న లాజిక్ ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఈ రంగు మార్పుపై సోషల్ మీడియాలో సైతం పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఈ వివాదంపై స్పందించిన హాకీ ఇండియా సీనియర్ అధికారి ఒకరు.. ఇందులో ఎలాంటి రాజకీయ కోణం లేదని కొట్టిపారేశారు. జాతీయ జెండాలో కాషాయం ఒక భాగమని, మార్పును ఎప్పుడూ స్వాగతించాలని ఆయన సూచించారు. సంప్రదాయ బ్లూ జెర్సీని మార్చడానికి ప్రధాన కారణం ఆటగాళ్ల విజిబిలిటీ అని ఆ అధికారి వివరించినట్లు న్యూస్18 ఇంగ్లీష్ కథనం పేర్కొంది. ప్రస్తుతం అంతర్జాతీయ హాకీ మ్యాచ్‌లు ఎక్కువగా బ్లూ టర్ఫ్ (మైదానం) పైనే జరుగుతున్నాయి. మైదానం రంగు, జెర్సీ రంగు ఒకేలా ఉండటం వల్ల ఆటగాళ్లను గుర్తించడం వీక్షకులకు కష్టంగా మారుతోంది. ఆరెంజ్ రంగు వల్ల కాంట్రాస్ట్ పెరిగి, టర్ఫ్‌పై ఆటగాళ్లు స్పష్టంగా కనిపిస్తారని ఆయన పేర్కొన్నారు. కొత్త కిట్‌ను ఆవిష్కరిస్తూ హాకీ ఇండియా ట్విట్టర్ (ఎక్స్) వేదికగా ఆసక్తికరమైన పోస్ట్ చేసింది. జెర్సీలోని ప్రతి కుట్టు ఒక కథను చెబుతుందని, ప్రతి రంగు దేశ గర్వాన్ని చాటుతుందని పేర్కొంది. కాషాయ రంగు ధైర్యం, త్యాగం, విజయాలకు ప్రతీక అని వెల్లడించింది. ఉదయిస్తున్న సూర్యుడి స్ఫూర్తితో రూపొందించిన ఈ డిజైన్ సరికొత్త ఆరంభానికి సంకేతమని వివరించింది. ఇందులో తెలుపు రంగు ప్రత్యామ్నాయ జెర్సీలు కూడా ఉంటాయి. జెర్సీ మార్పు నిర్ణయం తనకు ఎంతో ఇబ్బందికరంగా అనిపించిందని వీరేన్ రస్కిన్హా ఎక్స్‌లో పోస్ట్ చేశారు. భారత జట్టు వారసత్వం, గుర్తింపు ఎప్పుడూ 'బ్లూ' రంగుతోనే ముడిపడి ఉన్నాయని ఆయన గుర్తుచేశారు. ఎన్నో ఏళ్ల పాటు గర్వంగా బ్లూ జెర్సీ ధరించానని, అభిమానులు కూడా మన జట్టును ఆ రంగులోనే చూడాలని కోరుకుంటారని అభిప్రాయపడ్డారు. తన వాదన కేవలం జాతీయ జట్టు గుర్తింపు, వారసత్వం గురించేనని రస్కిన్హా స్పష్టం చేశారు.



# వన్డే వరల్డ్‌కప్ వేదికలు ఖరారు..

## మూడు దేశాల్లోని ఆతిథ్య నగరాలివే..!

క్రికెట్ అభిమానులకు గుడ్‌న్యూస్. వచ్చే ఏడాది పురుషుల వన్డే ప్రపంచకప్ వేదికలను అంతర్జాతీయ క్రికెట్ మండలి(×జజ) ప్రకటించింది. దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియాలు సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న ఈ మెగా టోర్నీని మొత్తంగా 12 నగరాల్లో నిర్వహించనుంది ఐసీసీ. అయితే.. సింహభాగం మ్యాచ్‌లు దక్షిణాఫ్రికాలోనే జరుగనున్నాయని ఐసీసీ గురువారం వెల్లడించింది. జింబాబ్వేలోని మూడు, నమీబియాలో ఒకేఒక నగరంలో ప్రపంచకప్ మ్యాచ్‌లు ఆడిస్తామని అత్యున్నత బోర్డు పేర్కొంది. వచ్చే ఏడాది వన్డే ప్రపంచకప్ వేదికలు ఖరారయ్యాయి. దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియాలు సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న ఈ మెగా టోర్నమెంట్ మొత్తంగా 12 నగరాల్లో జరుగనుంది. ఆధునిక స్టేడియాల, మౌలిక వసతులు, ప్రేక్షకుల ఆదరణ.. ఈ మూడు విషయాలను దృష్టిలో పెట్టుకొని దక్షిణాఫ్రికాలోనే 8 సిటీలను ఎంపిక చేసింది ఐసీసీ. జింబాబ్వేలోని మూడు, నమీబియాలోని విండ్‌హోక్ నగరంలో ప్రపంచకప్ మ్యాచ్‌లు అభిమానులను అలరించనున్నాయి. 2027 అక్టోబర్ 4వ తేదీ నుంచి నవంబర్ 21 వరకూ వరల్డ్‌కప్ జరుగనుంది. మెగా టోర్నీకి 14 జట్లు అర్హత సాధించగా.. 54 మ్యాచ్‌ల అనంతరం విజేత ఎవరో తేలిపోనుంది. దక్షిణాఫ్రికా -- జొహన్నెస్‌బర్గ్, సెంచూరియన్, కేప్‌టౌన్, డర్బన్, కెబెర్హ, బ్లొఎమ్‌ఫొంటెన్, పార్ల్, కుగుపో సిటీ.జింబాబ్వే -- హరారే, బులవాయో, విక్టోరియా ఫాల్స్‌నమీబియా -- విండ్‌హోక్.

